

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 22-8-2025 పేజీలు: 20

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# నేడు మహా కౌన్సిల్




2వ పేజీలో

- 84 అంశాలపైచర్చ
- అభివృద్ధి ప్రణాళిలకు ఆమోదం తెలిపే అవకాశం!

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నేడు నిర్వహించనున్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిం చనున్న కౌన్సిల్ సమావేశంలో 84 అంశాలు సభ్యుల ఆమోదానికి చర్చకు రానున్నాయి.

• మీడియా సమావేశంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు కెకె రాజు సంచలన వ్యాఖ్యలు • రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న మాట్లాడరేం..

• ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలేమయ్యాయి..?

• మా వల్లే కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు..



2వ పేజీలో

## ఉక్కు ప్రయివేటీకరణపై మౌనం ఎందుకు..!



7వ పేజీలో

సింహాచల దేవస్థానాన్ని సందర్శించిన

## కలెక్టర్

ఉచిత బస్సే ఎక్కుతామంటున్న

# మహిళలు

- రోజుకు 576 బస్సుల్లో రెండు లక్షల మంది ప్రయాణం
- రోజువారి ప్రయాణంలో 65 శాతం మంది మహిళలే



- మహిళలతో కిక్కిరిసిపోతున్న దేవస్థానాలు
- దేవస్థానం బస్సులు ఎక్కేందుకు ఇష్టపడని మహిళలు
- ఆటో వాలాలపై తీవ్ర ప్రభావం..

సగానికి తగ్గిన ఆదాయం

విశాఖపట్నం, ఆగస్టు 21, రీజనల్ బ్యూరో: రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఐదు రోజులు అయింది. గడిచిన ఈ ఐదు రోజుల్లో (తరువాయి 2వ పేజీలో)




## జీవీఎంసీ జోన్ -4లో

# అవినీతి బట్టబయలు

2వ పేజీలో

- విశాఖ వెలంపేట ప్రాంతంలో పక్కకు ఒరిగిన ఐదంతస్తుల భవంతి
- భయం తో పరుగులు పెట్టిన అపార్ట్మెంట్ వాసులు
- అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం
- పథకం ప్రకారం అక్రమ
- కశిరెడ్డి ప్లాజా అక్రమ నిర్మాణంకి సహకరించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది..!
- కుప్పకూలి ఉంటే 9 కుటుంబాల ప్రాణాలు గాలి లోకి
- అధికారుల అవినీతి కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్
- వెలంపేట ఘటన పై కొత్త కమీషనర్ సీరియస్




6వ పేజీలో

## చోరీ కేసులో నిందితుల అరెస్టు

# జీవీఎంసీ జోన్ 4 లో అవినీతి బట్టబయలు..!

**మేజర్ న్యూస్ : విశాఖపట్నం**

గ్రేటర్ విశాఖలో జీవీఎంసీ అధికారులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు.కార్పొరేషన్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నప్పటికీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏమి పట్టనట్టు అక్రమ నిర్మాణాలను ప్రోత్సాహిస్తూ,అందినకాడికి దోచుకుంటూ పరోక్షంగా మున్సిపల్ ఆదాయానికి గండికొడుతూ కోట్ల రూపాయల నష్టాన్ని తెచ్చిపెడుతున్నారు.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరగడం ఇక్కడ సర్వ సాధారణ విషయంగా మారిపోయింది. వీటిపై స్థానికులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు ఏమి పట్టనట్టు వ్యవహరించడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ కార్యాలయాల్లో పనులు పారదర్శకంగానే జరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతోన్నా.. అవన్నీ వట్టి మాటలేనని విశాఖ మున్సిపల్ కార్యాలయాన్ని చూస్తే అర్థమవుతుంది. ఇక్కడ పైసలు లేనిదే ఏ పని జరగదు. చేతులు తడపందే ఏ ఫైలు ముందుకు కదలదనే ఆరోపణలు ఉన్నాయి.ఇందుకు ఉదాహరణ విశాఖ బలంపేట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన భవనం పిల్లర్లు బీటలు వారి ఒరిగి పోవడం కనిపిస్తుంది.వెలంపేటలో బుధవారం రాత్రి ఐదు అంతస్థుల భవనం పక్కకు ఒరిగింది. దాంతో హుటాహుటిన ఆ భవంతిలో నివాసం ఉంటున్న వారిని అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. రెండేళ్ల క్రితం నిర్మించిన కశిరెడ్డి ప్లాజాలో తొమ్మిది కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు.

ఆ పక్కనే మూడేళ్ల క్రితం మరో భవంతి ధరణి ఫంక్షన్ హాల్ నిర్మించారు. ఈ రెండూ అనుమతులకంటే ఎక్కువ అంతస్థులు నిర్మించారు. కొద్దిరోజుల క్రితం కశిరెడ్డి ప్లాజా బిల్డింగ్ కుడి వైపున ఉన్న ఫంక్షన్ హాల్ బిల్డింగ్ పైకి వాలింది. ఇటీవల వర్షాలు కురవడంతో మరింతగా ఒరిగిపోయింది. భవనం పిల్లర్లు బీటలు వారాయి. దీనిని గమనించిన స్థానికులు ఫిర్యాదు చేయడంతో రాత్రి జీవీఎంసీ అధికారులు, పోలీసులు, ఆ భవంతిలో నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించారు. బిల్డింగ్ యజమానులకు నోటీసులిచ్చారు.

**న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్న ఫ్లాట్ల కొనుగోలుదారులు**

అయితే, అనుమతులు ఇచ్చిన దాని కంటే ఎక్కువ ఫ్లోర్లు నిర్మించడం వల్లే ప్రమాదకరంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రమాదకరంగా మారిన బిల్డింగును కూల్చివేయడం తప్ప మరో మార్గం కనిపించడం లేదని అధికారులు చెబుతున్నారు. 40 లక్షల చొప్పున ఫ్లాట్ కొనుగోలు చేశామని యజమానులు అంటున్నారు.. ఒక్కరోజులోనే జీవీఎంసీ అధికారులు భవనాన్ని ఖాళీ చేయాలన్నారు. సామాన్లు భవనంలోనే ఉంచి కుటుంబాలతో బయటకు వెళ్లిపోయామని, అధికారులు, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలంటున్నారు ఫ్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు.అయితే వెలంపేట ప్రాంతంలో భూమి లూజ్ సాయిల్ రకానికి చెందిందని, బలమైన పునాదులు లేని భారీ భవనాలు నిలవలేవని ఇంజనీర్లు పేర్కొన్నారు.

**అధికారుల అవినీతిపై ప్రతిపక్షాల విమర్శలు..**

విశాఖనగరానికి భారీగా వలసలు పెరగడంతో ఇక్కడ జనాభా అంతకందుకు పెరుగుతూ వస్తుంది.దీంతో ఇక్కడ నిర్మాణ రంగం పుంజుకుంది. నగరంలోని జనాభాకు తగినట్లే నిర్మాణాలు కూడా పెరుగుతున్నాయి.భవన నిర్మాణాల అనుమతి కోసం ఆన్లైన్?లోనే అనుమతులు పొందాల్సి ఉండగా.. ఇక్కడవేమి పని చేయవు. పని కోసం కార్యాలయాలకే తప్పక వెళ్లాల్సి వస్తోంది.ప్రతీ పనికి ఇంతా.. అనే రీతిలో కాసులు చెల్లిస్తేనే పనులు జరుగుతాయని బాధితులు చెబుతున్నారు. అనుమ తులే కాదు, ప్రతి ఫైలుకు ఎంతో కొంత ముట్టజెప్పాల్సిందేనని వాపోతున్నారు. ఇంత అవినీతి మునెపన్నడూ లేదని ప్రతిపక్ష కౌన్సిలర్లు విమర్శిస్తున్నారు!!

**ఒక్కో నిర్మాణానికి ఒక్కో రేటు..?**

గ్రేటర్ విశాఖలో టౌన్ ప్లానింగ్ అధికారుల హవా నడుస్తుంది. వీరు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా వ్యవహారాలు నడుస్తున్నాయని అంతా అనుకుంటు న్నారు. కార్పొరేషన్ లో ఏ డివిజన్ లోనైనా అక్రమ నిర్మాణం జరిగినా...వీరిని ఏ అధికారి పిలిచి మందలించక పోవడంతో అక్రమ సంపాదనకు తెరలేపారు. నగరంలో ఎక్కడ అక్రమ కట్టడాలు జరిగినా.. ముందుగా తెలిసేది ఒక్క తాత్కాలిక సిబ్బందికి మాత్రమే.. వీరు చిన్న చిన్న అక్రమ ఆకట్టడాల విషయా లను తామే సొమ్ము చేసుకుంటూ భారీ కట్టడాల ప్రస్తావనను టౌన్ ప్లానింగ్ అధి కారుల దృష్టికి తీసుకెళ్తున్నారట. ఈ తాత్కాలిక సిబ్బంది ఒక్కో నిర్మాణానికి ఒక్కో రేటు నిర్ణయించి అధికారులకు నిర్మాణదారునికి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ, దగ్గరుండి అన్నీ వ్యవహారాలు చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**అధికారుల అవినీతి ,అక్రమాలపై దృష్టి సారించాలి...**

విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పర్యవేక్షణ లేకపోవడంతో కింద స్థాయి అధికారుల హవా కొనసాగుతుంది.మున్సిపల్ లోని ఏ వార్డు కెళ్ళినా,ఏ గల్లీ కెళ్ళినా అక్రమ నిర్మాణాలు, సెట్ బ్యాక్ లేకపోయినా అధికారులు ఇచ్చిన అనుమతులు,అవినీతి అధికారుల బాగోతాలు, అనుమతి లేకుండా పై అంతస్తులు నిర్మించిన, నిర్మిస్తున్న భవనాలు దర్శనమిస్తుంటాయి. వీటిలో మొదటగా తాత్కాలిక సిబ్బంది చైన్ మెన్లు మొదటగా వసూళ్లకు దిగుతారు. భవన నిర్మాణ యజమానితో బేరం మాట్లాడుతారు. వారు ఇవ్వలేదో ఇక ఆ ఇంటి యజమానికి చుక్కలు చూపిస్తారు. ఈ వ్యవహారం అటు మున్సిపల్ కమీషనర్ కు కానీ ఇటు అధికారులకు తెలియనియనివ్వకుండా తాత్కాలిక సిబ్బంది ఎంతో జాగ్రత్త పడుతున్నారు.

# ఉక్కు ప్రయివేటీకరణపై మౌనం ఎందుకు..!

**మేజర్ న్యూస్: విశాఖపట్నం.**

ఉక్కు కర్మాగారం పై విశాఖ లో రాజకీయం రసవత్తరంగా మారింది. అటు కూటమి ఇటు వైసీపీ ఇరు పార్టీ లకు విమర్శలకు వేదికైంది.గురువారం మీడియా సమావేశంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల మందు స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని నమ్మించి, అధికారంలోకివచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రజలను కూటమి ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.మా వల్లే కేంద్రంలో ప్రభుత్వం నడుస్తోందని చెబుతున్న కూటమి నేతలు... విశాఖ ఉక్కుపై చిత్తశుద్ధి ఉంటే ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాజీనామాలు చేయాలని సవాల్ విసిరారు. ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అసెంబ్లీలో తీర్మానం చేయడంతో పాటు, విశాఖ వేదికగా ఇదే విషయాన్ని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేసిన విషయం గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగేవరకు కార్మిక సంఘాలు, రాజకీయ పక్షాలతో కలిసి పోరాటం దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని కేకే రాజు స్పష్టం చేశారు.

***ప్రయివేటీకరణ దిశగా కేంద్రం అడుగులు:***

కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది. గత ఐదేళ్లలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ విషయంలో పెద్ద ఎత్తున వైయస్సార్సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారు. ఎన్నికలకు ముందు తియ్యని మాటలతో రాష్ట్ర ప్రజలను, ఉక్కు ఫ్యాక్టరీ కార్మిక సంఘాలను, కార్మికులను మోసం చేస్తూ అబద్ధపు హామీలిచ్చారు. మా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కానివ్వమని హామీ ఇచ్చారు. మాకు ఓట్లేసి గెలిపిస్తే.. మమ్మల్ని అసెంబ్లీకి, పార్లమెంటుకు పంపిస్తే.. సొంత గనులు కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సొంతగనులు కేటాయించేలా చేస్తామని నమ్మబలికారు. కానీ ఇవాళ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ దిశగా కేంద్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులకి మడుగులొత్తుతూ కార్మికు సంఘాలకి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి ఉన్న సుమారు లక్ష కుటంబాలకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. స్టీల్ ప్లాంటుకు ప్యాకేజీ పేరుతో మభ్యపెట్టి.. ఆ ప్యాకేజీ పేరుతో తీసుకొచ్చిన రూ.11,400 కోట్లలో ఇప్పటివరకు రూ.8,500 కోట్లు ఇచ్చారు. దాన్ని కూడా ప్లాంటు అభివృద్ధికి వినియోగించకుండా.. గతంలో ప్లాంటుకు జీఎస్టీ, ఇతర అవసరాలకు, బెదిరించి వీఆర్ ఎస్ తీసుకునేలా చేసిన ఉద్యోగులకు వెచ్చించారు.ఇవాళ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే విశాఖపట్నం ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నమ్మకం ఉంటే.. ఉత్తరాంధ్ర వాసుల ఆత్మగౌరవాన్ని కాపాడాలనే చిత్తశుద్ధి ఉంటే విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకించాలి కోరారు.

**మా ప్రభుత్వ హాయంలో ప్లాంట్ కోసం పోరాటం:**

జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదేళ్లూ...రాష్ట్ర ప్రజలు, కార్మిక సంఘాలను మమేకం చేస్తూ చేసిన పోరాటాల ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణ దిశగా వేసిన ప్రతి అడుగును అడ్డుకున్నారు. విశాఖపట్నం వచ్చినప్పుడు కూడా ఇదే అంశంపై కార్మిక సంఘాల అఖిల పక్షంతో సమావేశమై వారు చెప్పిన సూచనలు, సలహాలు తీసుకోవడంతో పాటు స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ...

అసెంబ్లీలో తీర్మానం చేసి, దాన్ని కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపించారు. ఆ తర్వాత ప్రధానిని కూడా కలిసి విశాఖ స్టీల్ ను ప్రయివేటైజేషన్ చేయవద్దని విజ్ఞప్తి చేయడంతో పాటు స్టీల్ ప్లాంట్ ను నష్టాల నుంచి గట్టెక్కించి బయటకు తీసుకురావడానికి నిపుణులు, మేధావులు చెప్పిన మార్గాలను కూడా కేంద్రానికి నివేదించారు. ప్రయివేటీకరణ కాకుండా పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకొచ్చారు. 2019-24 వరకు మాకున్న ఎంపీలతో కేంద్ర ప్రభుత్వానికి అవసరం లేకపోయినా.. జగన్మోహన్ రెడ్డి గారు పెద్ద ఎత్తున పోరాటం చేయడంతో పాటు ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేసి, ఈ ప్రాంతంలో ఉన్న కార్మిక సంఘాల నాయకులను, ఉత్తరాంధ్రా మేధావులను, ప్రజా సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంలో ఉన్న పెద్దలను కలిసేలా చేసి, జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేసి మా వాణిని వినిపించారాని తెలిపారు.

# నేడు మహా కౌన్సిల్

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నేడు నిర్వహించనున్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిం చనున్న కౌన్సిల్ సమావేశంలో 84 అంశాలు సభ్యుల ఆమోదానికి చర్చకు రానున్నాయి. వీటిలో పలు అభివృద్ధి పనులతో పాటు వివిధ విభాగాలకు సంబంధించి సర్వీస్ అంశాలు, రెవెన్యూ అంశాలు చర్చకు రానున్నాయి. జీవీం సీ పరిధిలో ఉన్న పలు బీచ్లో 20 మంది అద నపు బీచ్ లైఫ్ గార్డ్స్ నియామకం, 15వ ఆర్థిక సంఘం గ్రాంటులోని తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, శానిటేషన్ కోసం 2021-22 ఏడాదికి సవరించిన వార్షిక అభివృ ద్ధి ప్రణాళిక ఆమోదం, జోన్-1 పరిధి 2వ వార్డులో రూ.కోటి 70 లక్షలతో బీటీ రోడ్డు విస్త రణ, జోన్-2 పరిధి ఎండాడలో రూ.89 లక్షలతో బీటీ రోడ్డు, జోన్-4 పరిధి 32వ వార్డు సౌత్ల్ రోడ్డు అంబేడ్కర్ సర్కిల్ నుంచి రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎదురుగా ఉన్న ఐల్యాండ్ వరకు రూ.కోటి 45 లక్షలతో బీటీ రోడ్డు పున రుద్దరణ, అలాగే భీమిలి, గాజువాక, జోన్-3, జోన్-4, జోన్-5 పరిధిలో పలు అభివృద్ధి పను లకు సంబంధించి సభ్యుల ఆమోదానికి చర్చకు రాను న్నాయి. ఏఏటేబుల్ అజెండాగా మరికొన్ని కౌన్సిల్ లో సభ్యులు చర్చించ డానికి టైమ్ సరిపోనంతగా 84 అంశాలతో ప్రధాన అజెండా తయారు చేశారు. ఇదిలా ఉంటే మరొక 50 అంశాలతో రహస్యంగా టేబుల్ అజెండా తయారు చేసినట్టు కార్పొరేటర్లు చెబుతున్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎజెండాల అంశాలు పొందుపరచలేదని మరికొంతమంది కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు ప్రస్తుతం ప్రధాని జండాలో పొందుపరిచిన అంశాల్లో గాని టేబుల్ అజెండాలో గాని అనవసరమైనటువంటి అంశాలను చర్చికి పెట్టినట్టు వారు ఆరోపిస్తున్నారు .దీనివల్ల సభ్యుల సమయం వృధా కావడం తప్పించి ఎటువంటి ఉపయోగం లేదని వాపోతున్నారు

## ఉచిత బస్సే ఎక్కుతామంటున్న మహిళలు

(మొదటి పేజీ తరువాయి )

ఆర్టీసీ బస్సులన్నీ మహిళలతో నిండిపోతున్నాయి రోజుకు 576 బస్సులలో 2 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పలనాయుడు తెలియజేశారు. ప్రస్తుతానికి ఈ బస్సులలో 65% మహిళల ఆక్యుపెన్సి ఉందని, ఈనెలాఖరుకు 75 శాతానికి పెరిగే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. వచ్చే నెలాఖరుకు ఇది 80 శాతం వరకు చేరుతుందన్న ఆశాభావాన్ని ఆర్టీసీ ఆర్ఎం వ్యక్తం చేశారు.

**ఉక్కిరిబిక్కిరి అవుతున్న కండక్టర్లు**

ఇది ఇలా ఉండగా ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలు బస్సుల కోసం పెద్ద ఎత్తున ఎదురు చూడటం కనిపిస్తోంది. బస్సులు ప్లాట్ఫారం మీదకు వచ్చినప్పుడు పురుషులు, మహిళలు ఒకేసారి బస్సు ఎక్కుతున్నారు. ఈ పరిస్థితుల్లో కండక్టర్ టిక్కెట్టు ఎవరికి ఇవ్వాలి? ఎవరికీ అక్కర్లేదు అన్న విషయాన్ని తెలుసుకునే అవకాశం ఉండటం లేదని విశ్వసించిన సమాచారం. దీనివల్ల కొంతమంది అనర్హులు కూడా ఉచితంగా ప్రయాణం చేసే పరిస్థితి కనిపిస్తోంది. మహిళల దగ్గర సంబంధించిన గుర్తింపు కార్డులు కూడా పరిశీలించే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో కండక్టర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

**దేవస్థానాల బస్సులకు నష్టం**

కాగా ఈ ఉచిత బస్సు ప్రయాణం వలన వివిధ దేవస్థానాల బస్సులకు తీవ్ర నష్టం వాటిల్తోందని తెలుస్తోంది. ఉదాహరణ సింహాచలం దేవస్థానం బస్సులు విషయానికి వస్తే ఇక్కడ దేవస్థానానికి చెందిన నాలుగు బస్సులు ప్రతిరోజు కింద నుంచి కొండపైకి, పైనుంచి కిందకు ప్రయాణికులను తీసుకు వెళుతూ ఉంటాయి. ఈ బస్సుల్లో ప్రయాణించే టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించడంతో వారు ఈ దేవస్థానం బస్సులు ఎక్కడానికి ఇష్టపడటం లేదు. ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి రాక వచ్చినప్పటి నుంచి మహిళలు దేవస్థానాల బస్సులు ఎక్కడం మానేశారు. 'ఉచిత బస్సులు ఉన్నప్పుడు దేవస్థానం బస్సులు ఎందుకు ఎక్కుతాం' అని ఒక మహిళ వ్యాఖ్యానించటం గమనార్హం. నిన్న మొన్నటి వరకు దేవస్థానం బస్సులకు మంచి ఆదాయం వచ్చేది. ఇప్పుడు ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని దేవస్థానం ఉన్నతాధికారి ఒకరు 'సూర్య' దినపత్రిక ప్రతినిధికి తెలియజేశారు.

**ఆటోవాలాలకు 50 శాతం తగ్గిన ఆదాయం**

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రవేశపెట్టినప్పటి నుంచి ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా తగ్గింది. ఈ విషయమై ఆటో డ్రైవర్ల సంఘం నాయకుడు సత్యనారాయణ 'సూర్య' ప్రతినిధితో మాట్లాడుతూ నగరంలో సుమారు 25 వేలు, జిల్లా వ్యాప్తంగా 45 వేల ఆటోలు నిత్యం తిరుగుతున్నాయని చెప్పారు. నిన్న మొన్నటి వరకు ప్రతి ఆటో డ్రైవర్ రోజుకు సుమారు 800 రూపాయలు ఆదాయం సంపాదించుకునే వాడని, ఇప్పుడు అది 350 నుంచి 400 రూపాయలకు పడిపోయిందని తెలిపారు. గత ప్రభుత్వం వాహన మిత్ర పథకం కింద ఆటో డ్రైవర్లకు 10, 000 రూపాయలు ఇచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వం దీనిని 15 వేల రూపాయలకు పెంచుతామని చెప్పిందే కానీ, ఇప్పటివరకు ఆ పథకాన్ని అమలు చేయలేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వెల్లడించారు.

# వ్యవసాయ యంత్ర కాంట్రాక్టులో అక్రమాలు

## ◦ ధర్మాన కృష్ణ దాస్ విమర్శలు



**శ్రీకాకుళం టౌన్, ఆగస్ట్ 21, మేజర్‌న్యూస్:** రైతు ప్రయోజనాల కోసం ఉద్దేశించిన వ్యవసాయ యంత్ర పరికరాల కాంట్రాక్టుల్లో అవకతవకలు చోటుచేసుకోవడంపై మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. ఆగ్రోస్ జీఎం రాజమోహన్ ప్రభుత్వానికి రాసిన లేఖతో ఈ వ్యవహారం బయటపడిందని ఆయన అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో కృష్ణదాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రైతులకు అందాల్సిన యంత్ర పరికరాల పథకాన్ని కూడా కాంట్రాక్టుల ముసుగులో అవినీతికి వాడుకోవడం బాధాకరం. నిజాయితీ గల అధికారిని ఒత్తిడులు తట్టుకోలేక సెలవుపై వెళ్లే పరిస్థితి రావడం ఆందోళనకరం" అని ధర్మాన వ్యాఖ్యానించారు. ఆగ్రోస్ ఆధ్వర్యంలో జరుగుతున్న యంత్రపరికరాల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఈ ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని వారిని పట్టించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో టెక్కలి, ఆమదాలవలస పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు పేరాడ తిలక్, చింతాడ రవికుమార్, పార్టీ ముఖ్య నాయకులు అందవరపు సూరిబాబు, గొండు కృష్ణమూర్తి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, రాష్ట్ర యూత్ ఉప అధ్యక్షులు మెంటాడ స్వరూప్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయ్ , జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రౌతు శంకరరావు,జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎంఏ బేగు , మాజీ కార్పొరేషన్ చైర్మన్ దుంప లక్ష్మణరావు , మెండ శాస్త్రి గద్దిబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు వ్యక్తులు మృతి

**కోటబొమ్మాళి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మండలం జాతీయ రహదారి తర్లిపేట జంక్షన్ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాధంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి మండలం దుప్పిలపాడు గ్రామానికి చెందిన సబ్బి అప్పన్న, పాకివలస గ్రామానికి చెందిన పిట్ట గంగయ్యలు మృతి చెందారు. మృతుడు



అప్పన్న అత్తవారు పాకివలస కావడంతో ఆ గ్రామానికి చెందిన గంగయ్యతో కలిసి తర్లిపేట జంక్షన్ సమీపంలో ఉన్న రాజా డాబాకు భోజనం చేసి తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి పక్కన ఉన్న డివైండర్‌కు ఢీ కొనడంతో అప్పన్న, గంగయ్యలు అక్కడకక్కడే మృతి చెందారు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు. మృతుడు అప్పన్నకు భార్య లావణ్య, పిల్లలు ప్రియంక, హారిక, మణికంఠలు ఉన్నారు. అలాగే మృతుడు గంగయ్యకు భార్య వాణిశ్రీ, కుమార్తె నిఖిల్, కుమారుడు దిక్షిత్‌లు ఉన్నారు. దీంతో దుప్పిలపాడు, పాకివలస గ్రామాల్లో విషాదచాయలు అలముకున్నాయి.

## ఆధ్యాత్మిక సేవలో "ఆత్మసంతృప్తి"

### శాసనసభ్యులు గొండు.శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక సేవ ఆత్మసంతృప్తినిస్తుందని, శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక బ్యాంకర్స్ కోలనీలో శ్రీశ్రీశ్రీ శివబాలాజీ దేవాలయము 16 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల బృందం మహాకుంభాభిషేక మహొత్సవమును నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న గొండు. శంకర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి, సేవలతో తరించాలన్నారు. ప్రతి నిత్యం కొంత సమయాన్ని ఆధ్యాత్మిక సేవ, సమాజసేవలకు వెచ్చించాలని, ఈ రోజు మహాకుంభాభిషేక మహొత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందని, ఇంత వైభోగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సబ్యులకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. లోక కళ్యాణార్ధం ఇటువంటి మహొత్సవాలను నిర్వహించటం ఆనందదాయకమని, మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలకు సహకరించిన భక్తులకు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక సేవలో నిమగ్నమయ్యారు. ఈ మహా కుంబాభిషేక మహొత్సవంలో ఆలయ కమిటీ బృందం, స్థానికులు, భక్తులు, ఆధ్యాత్మిక సేవకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీని నెరవేర్చాలి..

### ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా..



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చిన విధంగా వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. 10 వ తరగతి విద్యార్హత కల్గిన మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూనే 15 సం,, సర్వీస్ కలిగిన మినీ వర్కర్లకు కూడా మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని, గ్రాట్యుటీ పెంపుదల తదితర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు డి.సరోజిని, కార్యదర్శి పి. భాగ్యలక్ష్మి, డి. సులోచన, ఎన్. పార్వతి, టి.అమరావతి, రమాదేవి తదితరులు నాయకత్వం వహించారు.

## గిరిజనులకు చట్టాలపై అవగాహన ఉండాలి

### -టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ నిర్మల



**మెలియాపుట్టి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** గిరిజనులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ బి నిర్మల అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని రామచంద్రాపురంలో గ్రామములో గిరిజనులకు చట్టాల పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర న్యాయ సేవాధికారి జిల్లా న్యాయ సేవ అధికారి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు అన్ని చట్టాల పై అవగాహన ఉండాలని తెలిపారు. అలాగే గిరిజనులకు న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా సేవలు అందిస్తుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పౌర హక్కుల చట్టాన్ని ప్రతి ఒక్కరు అమలు చేయాలని సూచించారు.అనంతరం ప్రతి పనికి జవాబుదారీతనం ఉండాలన్నారు.

# కిడ్నీ రోగులకు వైద్య సేవలు మరింత సులభతరం

- **కిడ్నీ ఆసుపత్రికి 2 కోట్ల రూపాయలు విలువ చేసే పరికరాలు**
- **పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చేతులు మీదుగా ప్రారంభం**



**పలాస, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం తోపాటు పలాస నియోజకవర్గంలో గల అనేక మంది కిడ్నీ రోగులకు ఇకపై వైద్య సేవలు అందించడం మరింత సులభతరం అవుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆనందం వ్యక్తం చేశారు.గత పాలకులు కిడ్నీ ఆసుపత్రిని నిర్మించారే తప్ప మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని అన్నారు.కిడ్నీ ఆసుపత్రిని రాష్ట్రంలో ఉన్నతమైన ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శిరీష హామీ ఇచ్చారు.పలాస కిడ్నీ ఆసుపత్రికు 2 కోట్లు రూపాయలు విలువ చేసే నూతనంగా వచ్చిన పరికరాలను గురువారం ఎమ్మెల్యే శిరీష ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు ఆసుపత్రి నిర్మాణం చేపట్టి గాలికి వదిలేయగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కోట్లు రూపాయలు విలువచేసే పరికరాలను ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.కిడ్నీ రోగులకు అదనంగా సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా 10 దయాలసిస్ యూనిట్లు ఆసుపత్రికి వితరణగా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆసుపత్రిలో సర్జరీలు చేసేందుకు అనుకూలంగా పరికరాలు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజతో పాటు డాక్టర్లు సిబ్బంది మంచి సేవలు అందిస్తున్నారని వారిని కొనియాడారు. కార్యక్రమంలో ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు,బడ్డ నాగరాజు,డొక్కరి శంకర్, మల్లా శ్రీనివాసరావు,ఎం నరేంద్ర కుమార్ (చిన్ని) జోగమల్లి, సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ, ఆర్ ఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**బాడంగి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** 33/11 కేవీ గజరాయనివలస విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని 11 కేవీ గజరాయనివలస రూరల్ ఫీడర్ పై చెట్టు కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో నేడు (శుక్రవారం) అంతరాయం కలగనున్నది అని బొబ్బిలిఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రఘు ఓ సందర్భంలో విలేకరులకు తెలిపారుఈ కారణంగా గజరాయనివలస ఏ జి ఎల్, ఎరుకులపాకలు, తెంటువలస, పెద్దపల్లి, పింద్రంగివలస, డొంకినవలస రైల్వే స్టేషన్, వీరసాగరం, డొంకినవలస, పిన్నవలస, కోడూరు, అచ్చియ్యపేట, గొల్లలపేట, బ్రాహ్మణవలస గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.విద్యుత్ అంతరాయం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగనున్నదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రఘు తెలిపారు.




# ఉప్పెనలా పార్టీని ముందుకు నడిపిద్దాం



## 30న విశాఖలో జరగనున్న విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మాధవి

**భోగాపురం, ఆగస్టు 21: మేజర్ న్యూస్ :** పార్టీలో ఉండే ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ ఆశయాలతో ముందుకు వెళ్లాలని అధినాయకుడు ఇచ్చే పిలుపును ప్రతి ఒక్కరు ఆస్వాదించాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. గురువారం భోగాపురం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 30న విశాఖలో జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుందని, నియోజకవర్గంలో ఉండే నాయకులు కార్యకర్తలు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. స్పష్టమైన కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలతో ఈ సమావేశం ఉంటుందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



తూకం వేయనిదే

# రేషన్ సరుకులు తేవద్దు..!

## ఎమ్మార్వో ఎ.సులోచనా రాణి.!



**మెరకముడిదాం, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి సరుకులు తూకం వేయకుండా రేషన్ డిపోలకు తేవద్దని రేషన్ డీలర్లు కు ఎమ్మార్వో ఎ.సులోచనా రాణి మండల డీలర్లు కు సూచించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో ఎ.సులోచనా రాణి మండల డీలర్లతో గురువారం సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో మాట్లాడుతూ, పాత ఎం.డి.యు ఆపరేటర్లు రేషన్ సరుకులు పంపిణీ చేస్తే 6ఎ కేసు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హెచ్చరించారు. కార్డుదారులకు సక్రమంగా తూకం వేసి ఇవ్వాలని మరియు కార్డుదారులతో సత్ప్రవర్తన అలవర్చుకోవాలని డీలర్లుకు చూపించారు.65 సంవత్సరాలు నిండిన వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన లిస్ట్ ప్రకారం ఈనెల 25వ తారీకు నుంచి ఇంటికి తీసుకెళ్లి సరుకులు పంపిణీ చేయాలని అన్నారు. డీలర్స్ ఎవరైనా సెలవు పెట్టినట్లయితే ఎమ్మార్వో కు లేదా సిఎయస్టిటీ కి ముందుగా తెలియపరచి వారి అనుమతి తీసుకోవాలన్నారు. ఇప్పుడున్న ఈ పాస్ మిషన్ లు త్వరలో మార్పు చేయటం జరుగుతుందన్నారు. కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు తెలియ జేశారు. ప్రతినెలా మండలంలో ఉన్న 44 మంది రేషన్ డీలర్స్ తప్పకుండా హాజరుకావాలని, లేనిచో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డీలర్స్ గౌరవ అధ్యక్షులు జిల్లా డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కెంగువ శ్రీనివాసరావు, డీలర్స్ ప్రెసిడెంట్ సుంకరి జయసింహా నాయుడు, గొర్లె ఆనంద, జమ్ము. ఆదినారాయణ తదితర డీలర్లు పాల్గొనడం జరిగింది.

# డ్రోన్ కెమెరాలతో నిఘా

## - ఎస్ఐ బి.గణేష్



**నెల్లిమర్ల, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను కనిపెట్టేందుకు డ్రోన్ కెమెరాలతో పటిష్ట నిఘా పెట్టినట్లు ఎస్ఐ బి.గణేష్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, పూడమ్మ తల్లి వనుం గుడి పరిసరాలు, డైట్ కళాశాల రహదారి తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా సహాయంతో గురువారం సెర్చ్ నిర్వహించారు. గంజాయి వినియోగం, బహిరంగ మద్యపానం తదితర అసాంఘిక కార్యకలాపాల ఆచూకీ కోసం కెమెరా సహాయంతో వెదికారు. ఇకపై ఎప్పటికప్పుడు ఇదే విధంగా డ్రోన్ కెమెరాలతో సెర్చ్ నిర్వహిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మా ఆకలి గోడు వినండి మహాప్రభో



**భోగాపురం, ఆగస్టు 21: మేజర్ న్యూస్ :** శిశువు కడుపులో పడిన నుంచి తల్లిని సంరక్షించడం, పుట్టిన బిడ్డకు అవసరమైన పోషకాహారం అందించడం, బాలింతగా ఉన్న మాతృమూర్తికి అవగాహన కల్పించడం, ప్రీ స్కూల్ పేరుతో పిల్లలకి చదువు నేర్పించడం ఇవన్నీ అంగనవాడి వ్యవస్థలో ఒక భాగమైందని అందులో పని చేస్తున్న ఉద్యోగికి కల్పించే భద్రత నేడు కరువవడం దయనీయమని భోగాపురం అంగన్వాడి యూనియన్ నాయకులు జి.ప్రవీణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం భోగాపురం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తూ పలు సమస్యలను విన్నవించుకున్నారు. వేతనాలు పెంచాలని, 5 జి సెల్ ఫోన్లు ఇస్తూ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, ఎఫ్.ఆర్.ఎస్ యాప్ రద్దు చేయాలన్న పలు డిమాండ్లను వివరించారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మీకాంతం, కె.హేమలత, జి.ఉష, జి.నర్సమ్మ, పి.సంతోషి, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ లక్ష్మి గణపతి సహితీ శత చండీ రుద్ర యాగం



**లక్క వరపు కోట ఆగస్టు21, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీరాంపురం గ్రామ కేంద్రంగా నడపబడుతున్న స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యాజమానులు బండి సురేష్ కుమార్ పద్మ దంపతులు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి సహిత శత చండీ రుద్రయాగం కంపెనీ ఆవరణలో వేద పండితులు వేద మంత్రోచ్చర్ణ లతో మంగళవారం న ప్రారంభము కాగా మూడు రోజు పాటు నిర్విగ్నంగా సాగిన ఈ యాగం గురువారం నాడు చండీ పరాయణ హోమం మహా పూర్ణాహుతి అవబ్రదం వేద స్వస్తి మహాదాశీర్వచనంతో ఈ పూజా కార్యక్రమం నవైభవంగా ముగిసింది. చివరి రోజు ఈ పూజా కార్యక్రమంలో పలువురు రాజకీయా నాయకులు వివిధ పరిశ్రమల అధిపతులు పాలొగొన్నారు వీరికి వేద పండితులు ఆశీర్వాదములు అమ్మ వారి ప్రసాదం అందజేశారు వీరిలోమాజీ రాజ్య సభ సభ్యులు జీవిఎల్ నరసింగరావు రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీ నివాసరావు ఎమ్మెల్యే గణ బాబు వంశీ కృష్ణ యాదవ్ విఎమ్‌డిఏ చైర్మన్ గోపాల్ విశాఖపట్నం డిప్యూటీ మేయర్ తదితరులు వున్నారు అలాగే జిల్లా మండల అధికారులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాద పంపిణీ కంపెనీ ఆవరణలో ఏర్పాటు చేసారు. కంపెనీలో ఉద్యోగులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ లోక కళ్యాణం కోసం ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం గా పాల్గొన్న ముఖ్య నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సురేష్ కుమార్ కుటుంబ సభ్యులు కంపెనీ ప్రతి నిధులు పరిసర ప్రాంతం ప్రజలు నాయకులుకార్మికులు పాల్గొన్నారు

# నెల్లిమర్ల ఎంఈవో మూర్తికి ఘన సత్కారం



**నెల్లిమర్ల, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండల విద్యా శాఖ అధికారి ఉపాధ్యాయుల సూర్య నారాయణ మూర్తిని ఉపా ధ్యాయ సంఘాల నాయకులు, ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఘనంగా సత్కరిం చారు. ఎంఇఓ కార్యాలయం వద్ద గురు వారం ఘనంగా ఈ సత్కారం నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యారంగ పరిరక్షణకు అయన చేస్తున్న సేవలకు గుర్తింపు లభించిందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్, ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఉండ్రు శ్రీనివాసరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మద్దిల సత్యనారాయణ, ఎపిటిఎఫ్ మండల అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పొట్నూరు వాసుదేవరావు, ఆప్టా, జిల్లా ప్రధాన కార్యదర్శి వంకర రమణ, యస్.సి, యస్.టి సంఘం జిల్లా అధ్యక్షుడు లోపింటి ప్రసాద్, ఎ.సత్యానందం,కె.త్రినాధరావు, కె.పద్మావతి, ఆర్.చంద్రకళ, కె.జయశంకర్, ప్రైయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర కాంట్రాక్టులో అక్రమాలు

**• ధర్మాన కృష్ణ దాస్ విమర్శలు**



**శ్రీకాకుళం టౌన్, ఆగస్ట్ 21, మేజర్‌న్యూస్:** రైతు ప్రయోజనాల కోసం ఉద్దేశించిన వ్యవసాయ యంత్ర పరికరాల కాంట్రాక్టుల్లో అవకతవకలు చోటుచేసుకోవడంపై మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. అగ్రోస్ జీఎం రాజమోహన్ ప్రభుత్వానికి రాసిన లేఖతో ఈ వ్యవహారం బయటపడిందని ఆయన అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో కృష్ణదాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "రైతులకు అందాల్సిన యంత్ర పరికరాల పథకాన్ని కూడా కాంట్రాక్టుల ముసుగులో అవినీతికి వాడుకోవడం బాధాకరం. నిజాయితీ గల అధికారిని ఒత్తిడులు తట్టుకోలేక సెలవుపై వెళ్లే పరిస్థితి రావడం ఆందోళనకరం" అని ధర్మాన వ్యాఖ్యానించారు. అగ్రోస్ ఆధ్వర్యంలో జరుగుతున్న యంత్రపరికరాల పంపిణీ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఈ ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని వారిని పట్టించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో టెక్కలి, ఆమదాలవలస పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు పేరాడ తిలక్, చింతాడ రవికుమార్, పార్టీ ముఖ్య నాయకులు అందవరపు సూరిబాబు, గొండు కృష్ణమూర్తి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, రాష్ట్ర యూత్ ఉప అధ్యక్షులు మెంటాడ స్వరూప్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయ్ , జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రౌతు శంకరరావు,జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎంఏ బేగు , మాజీ కార్పొరేషన్ చైర్మన్ దుంప లక్ష్మణరావు , మెండ శాస్త్రి గద్దిబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు వ్యక్తులు మృతి



**కోటబొమ్మాళి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మండలం జాతీయ రహదారి తర్లిపేట జంక్షన్ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాధంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి మండలం దుప్పిలపాడు గ్రామానికి చెందిన సబ్బి అప్పన్న, పాకివలస గ్రామానికి చెందిన పిట్ట గంగయ్యలు మృతి చెందారు. మృతుడు అప్పన్న అత్తవారు పాకివలస కావడంతో ఆ గ్రామానికి చెందిన గంగయ్యతో కలిసి తర్లిపేట జంక్షన్ సమీపంలో ఉన్న రాజా డాబాకు భోజనం చేసి తిరిగి వస్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి పక్కన ఉన్న డివైండర్‌కు ఢీ కొనడంతో అప్పన్న, గంగయ్యలు అక్కడకక్కడే మృతి చెందారు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తెలిపారు. మృతుడు అప్పన్నకు భార్య లావణ్య, పిల్లలు ప్రియంక, హారిక, మణికంఠలు ఉన్నారు. అలాగే మృతుడు గంగయ్యకు భార్య వాణిశ్రీ, కుమార్తె నిఖిల్, కుమారుడు దిక్షిత్‌లు ఉన్నారు. దీంతో దుప్పిలపాడు, పాకివలస గ్రామాల్లో విషాదచాయలు అలముకున్నాయి.

## ఆధ్యాత్మిక సేవలో "ఆత్మసంతృప్తి"

**శాసనసభ్యులు గొండు.శంకర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక సేవ ఆత్మసంతృప్తినిస్తుందని, శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక బ్యాంకర్స్ కోలనీలో శ్రీశ్రీశ్రీ శివబాలాజీ దేవాలయము 16 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల బృందం మహాకుంభాభిషేక మహోత్సవమును నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న గొండు. శంకర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి, సేవలతో తరించాలన్నారు. ప్రతి నిత్యం కొంత సమయాన్ని ఆధ్యాత్మిక సేవ, సమాజసేవలకు వెచ్చించాలని, ఈ రోజు మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందని, ఇంత వైభోగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సబ్యులకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. లోక కళ్యాణార్ధం ఇటువంటి మహోత్సవాలను నిర్వహించటం ఆనందదాయకమని, మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలకు సహకరించిన భక్తులకు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక సేవలో నిమగ్నమయ్యారు. ఈ మహా కుంబాభిషేక మహోత్సవంలో ఆలయ కమిటీ బృందం, స్థానికులు, భక్తులు, ఆధ్యాత్మిక సేవకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీని నెరవేర్చాలి..

**ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా..**



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చిన విధంగా వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. 10 వ తరగతి విద్యార్హత కల్గిన మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూనే 15 సం,, సర్వీస్ కలిగిన మినీ వర్కర్లకు కూడా మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని, గ్రాట్యుటీ పెంపుదల తదితర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు డి.సరోజిని, కార్యదర్శి పి. భాగ్యలక్ష్మి, డి. సులోచన, ఎన్. పార్వతి, టి.అమరావతి, రమాదేవి తదితరులు నాయకత్వం వహించారు.

## గిరిజనులకు చట్టాలపై అవగాహన ఉండాలి

**–టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ నిర్మల**



**మెలియాపుట్టి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** గిరిజనులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ బి నిర్మల అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని రామచంద్రాపురంలో గ్రామములో గిరిజనులకు చట్టాల పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర న్యాయ సేవాధికారి జిల్లా న్యాయ సేవ అధికారి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనులకు అన్ని చట్టాల పై అవగాహన ఉండాలని తెలిపారు. అలాగే గిరిజనులకు న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా సేవలు అందిస్తుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పౌర హక్కుల చట్టాన్ని ప్రతి ఒక్కరు అమలు చేయాలని సూచించారు.అనంతరం ప్రతి పనికి జవాబుదారీతనం ఉండాలన్నారు.

# కిడ్నీ రోగులకు వైద్య సేవలు మరింత సులభతరం

- **కిడ్నీ ఆసుపత్రికి 2 కోట్ల రూపాయలు విలువ చేసే పరికరాలు**
- **పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చేతులు మీదుగా ప్రారంభం**



**పలాస, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం తోపాటు పలాస నియోజకవర్గంలో గల అనేక మంది కిడ్నీ రోగులకు ఇకపై వైద్య సేవలు అందించడం మరింత సులభతరం అవుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆనందం వ్యక్తం చేశారు.గత పాలకులు కిడ్నీ ఆసుపత్రిని నిర్మించారే తప్ప మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని అన్నారు.కిడ్నీ ఆసుపత్రిని రాష్ట్రంలో ఉన్నతమైన ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శిరీష హామీ ఇచ్చారు.పలాస కిడ్నీ ఆసుపత్రికు 2 కోట్లు రూపాయలు విలువ చేసే నూతనంగా వచ్చిన పరికరాలను గురువారం ఎమ్మెల్యే శిరీష ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు ఆసుపత్రి నిర్మాణం చేపట్టి గాలికి వదిలేయగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కోట్లు రూపాయలు విలువచేసే పరికరాలను ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.కిడ్నీ రోగులకు అదనంగా సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా 10 డయాలసిస్ యూనిట్లు ఆసుపత్రికి వితరణగా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆసుపత్రిలో సర్జరీలు చేసేందుకు అనుకూలంగా పరికరాలు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజతో పాటు డాక్టర్లు సిబ్బంది మంచి సేవలు అందిస్తున్నారని వారిని కొనియాడారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు,బడ్డ నాగరాజు,డొక్కరి శంకర్, మల్లా శ్రీనివాసరావు,ఎం నరేంద్ర కుమార్ (చిన్ని) జోగమల్లి, సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ, ఆర్ ఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## 2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ తొలి దశ పనులు పూర్తి : ఎమ్మెల్యే గంటా



**భీమిలి ఆగష్టు 21(మేజర్ న్యూస్) :** భీమిలి పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గంటా హాజరైన జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి అభివృద్ధి కోసం ప్రత్యేక డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.విశాఖ నోవాటెల్ నుండి భీమిలి సాగరతీరం వరకు 200కోట్ల నిధులతో తీరం కోతకు గురి కాకుండా రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామన్నారు.

మధురవాడ లో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి 519కోట్ల కేటాయింపు. మధురవాడ లో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు 292కోట్లు కేటాం చారు అన్నారు.సాగర్ నగర్ తీరంలో 16కోట్ల తో పార్క్ ఏర్పాటు.2026జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం తొలిదశ పనులు పూర్తి చేయడం తో పాటు రహదారుల అనుసంధానం కు ప్రణాళికలు సిద్ధం.భీమిలి నుండి తగరపువలస కు మాస్టర్ ప్లాన్ లో 150అడుగులు ఉన్నప్పటికీ స్థానిక వ్యాపారుల సమస్య ద్రుష్టి లో ఉంచుకుని 80నుండి 100అడుగులు ఉండేలా రోడ్డు విస్తరణ పనులకు త్వరలో శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించారు.భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం పెందుర్తి మండలాలను జీవీఎంసీ లో విలీనం చెయ్యాలన్నారు.

## అన్నదాత సుఖీభవ పై అవగాహన సదస్సు



**పద్మనాభం,ఆగష్టు 21,మేజర్ న్యూస్ :** గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాల య సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కే అప్పలస్వామి మండలంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు అన్నదాత సుఖీభవ పథకం గురించి మీటింగ్ పెట్టడం జరిగింది. ఇంతవరకు మన మండలంలో తప్పుడుగా ఆధార్ 342 ఉన్నాయని చెప్పారు. అలాగే డెత్ లో 209 ఉన్నాయని తెలిపారు. ఈ తప్పుడుగా ఉన్న ఆధార రైతులని సరి చేసుకోమని ఆధార్ సీడింగ్ చేసుకోమని చెప్పడం జరిగిందని తెలిపారు. అలాగే డెత్ కేసులో ఉన్న రైతులకు వారి యొక్క కుటుంబ సభ్యులతో ముటేషన్ చేయించుకోమని చెప్పడం జరిగింది. తద్వారా తరువాత వేసే అన్న దాత సుఖీభవ పథకంలో వారికి డబ్బులు వారి అకౌంట్లో జమ అవుతాయని చెప్పడం జరిగింది. ఈ విషయంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు అగ్రికల్చర్ అసిస్టెంట్లు పెండింగ్ లిస్టులో ఉన్న రైతులని విలేజిల్లో వెళ్లి వాళ్లకి ఈ యొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ చలం, మండలంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### 12ఎంఎల్డీ ట్రీట్మెంట్ వద్ద నిరసన తెలిపిన వార్డ్ ప్రజలు




**గాజువాక ఆగస్టు 21.(మేజర్ న్యూస్) :**గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని వార్డ్ ప్రజలు 12ఎంఎల్డీ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద గురువారం ధర్నా చేశారు . ఈ సందర్భంగా టిడిపి వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు మాట్లాడుతూ 86 87 వార్డు లకు 12 ఎంఎల్డీ ప్లాంట్ నుండి ప్రజలకు మంచిటి సరఫరా అవుతుందని, ఈ ప్లాంట్ నిర్మించె సమయానికి రెండు వార్డులు కలిపి 25 వేలు జనాభా ఉన్నారని, ఇప్పుడు ఆ జనాభా 60 వేలకు పెరిగారని, 86,87 చుట్టు ప్రక్కల ఉన్న అపార్ట్మెంట్లు, ఆటోనగర్లో ఉన్నటువంటి చిన్న చిన్న కర్మాగారాలకు 15 సంవత్సరాల క్రితం అమర్చిన మోటార్ల ద్వారా ఈ ప్లాంట్ నుండి నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల ప్రజలకు మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నారని స్త్రీలు పల్లెలతో నీరు పట్టుకొని బిందెల్లో వేసుకునే దుస్థితి ఏర్పడిందని ఇప్పుడు ఎం వి వి అండ్ ఎంకే పార్క్ వారికి 400 కేఎల్ కావాలని అడగడం జరుగుతుందని ఎప్పటికీ 150 కేఎల్ కావాలని కౌన్సిల్లో పెట్టడం జరిగిందని అభిరామ్ కన్స్ట్రక్షన్స్ వారికి 50 కేఎల్ కావాలని కౌన్సిల్లో పెట్టడం జరిగిందని కావున ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేయాలని ఇప్పుడు ఉన్న మోడల్ మార్చి కొత్త పంపులు ఏర్పాటు చేసి కొత్త మోటార్లు 70హెచ్పీ మోటార్లను వినియోగంలోకి తెస్తే తప్ప ప్రజలకు నీరు అందించలేమన్నారు. వినియోగం పెరిగింది కాబట్టి తక్షణమే ఈ 12 ఎంఎల్డీ ప్లాంట్ కు ఆనుకొని మరో ప్లాంట్ ను నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సీనియర్ నాయకులు పావాడ రమణమూర్తి, డీవీ అప్పారావు,కణితి ఈశ్వరరావు, దాలయ్య, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, ఏటీయన్ మూర్తి, కర్రి కృష్ణ,కళ్యాణ్ చక్రవర్తి,సుందర్ సునీల్, సింహారి,సంద్రాన రాజేష్ , తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు, టీ జీ ఆర్ నగర్ కాలనీ సభ్యులు మరియు వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ లకు వేతనాలు పెంచాలి

### సి డి పి ఓ కు వినతి



భీమిలి ఆగష్టు 21 మేజర్ న్యూస్ : భీమునిపట్నంఅంగన్వాడీ లకు వేతనాలు పెంచాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని కోరుతూ ఎ పి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) స్థానిక ప్రాజెక్ట్ నాయకులు గురు వారం స్థానిక ఐ సి డి ఎస్, పి ఓ, శ్రీదేవి కి వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తమకు వేతనాలు పెంచలేదని, మన రాష్ట్రంలో 2019 నుంచి వేతనాలు పెంచలేదని వినతి పత్రం లో పేర్కొన్నారు. సమ్మె నేపథ్యంలో వేతనాలు పెంచుతామని 2024జూలై లో హామీ ఇచ్చినా సరే నేటికీ అమలు కాలేదని తెలిపారు.మినీ అంగన్వాడీ కేంద్రాల వర్కర్లను ప్రధాన కేంద్రాల కు వర్కర్లు గా మారుస్తూ జి ఓ ఇవ్వాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ నాయకులు ఆర్ వెంకట లక్ష్మి, శాంతి , పి పద్మ, శ్రీదేవి, ఆర్ అచ్యుతాంబ తది తరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

### సీఐ వాసునాయుడు



**ఆనందపురం ఆగస్టు21 (మేజర్ న్యూస్) :** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సిఐ చింతా వాసు నాయుడు తెలిపారు.తొమ్మిది రోజులకు మించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చవితి మండపాల్లో డీజే సౌండ్ వ్యవస్థ పూర్తిగా నిషేధమని చెప్పారు . నగర పోలీస్ కమిషనర్ డా. శంఖ బ్రత బాగ్చి ఆదేశాల మేరకు వేదిక ప్రోగ్రాంల ఏర్పాటుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేవని తెలిపారు.వినాయక మండపాల్లో కేవలం సాధారణ శబ్దం వచ్చే చిన్నపాటి మైక్ సెట్ మాత్రమే వాడుకోవాలని నిర్వాహకులకు సూచించారు.వినాయక మండపాల్లోనూ, ఊరేగింపు, నిమిజ్జా సమయంలో డీజే నిషేధం అన్నారునిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ చెప్పారు ఈ సందర్భం గా గురువారం ఆనందపురం పోలీస్ స్టేషన్లో సౌండ్ సిస్టం ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గంట్యాడ సంతోష్, పందిరి శివ, రైటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు వైసిపి నాయకులు గ్లాసులు, పల్లాలు పంపిణీ..



**తగరపువలస ఆగష్టు 21 మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 2వ వార్డు సంతపేట అంగన్వాడి స్కూల్ లో పిల్లలకు వైసీపీ మహిళ నాయకురాలు ఇంజె వరలక్ష్మి మనవడు గ్రీతిక అయాన్ పుట్టినరోజు సందర్భంగా టీచర్ కంతి మహంతి ,విజయకు మారి,వైసిపి నాయ కులు జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, వార్డు ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్,మాజీ కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి,మహిళా నాయకురాలు డబ్బీరు ప్రశాంతి, తేడ్లపు అప్పలరాజు,కొయ్య వెంకట లక్ష్మీ,నీలాపు సురేష్,చేతులు మీదుగా పిల్లలకు కంచాలు, గ్లాసులు, బిస్కెట్లు అందచేశారు.

## చోరీ కేసులో నిందితుల అరెస్టు

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

గాజువాక షీలానగర్ ప్రాంతంలో గల ఒక ఇంటిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారని క్రైమ్ డిసిపి లతా మాధురి తెలిపారు.గురువారం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయ దుర్గ పొలిమేర్స్ కంపెనీ యజమాని ఇంట్లో జరిగిన దొంగతనం కేసును అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన ఛేదించడం జరిగిందని చెప్పారు.ఈ కేసులో ఏ-1గా చిటికెల నాగేశ్వరరావు అలియాస్ నాగేశ్ (34), ఏ-2గా అర్జున జ్ఞాన ప్రకాశ్ (26), ఏ-3గా లింగిబెడి రాంబాబు (30) ను అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు.నిందితులు దొంగిలించిన 100 తులాల బంగారు ఆభరణాలు లో 72 తులాల బంగారు ఆభరణాలను , దొంగిలించిన నగదులో రూ. 13.5 లక్షలు లో రూ.9,04,200ల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. జూలై 13న గాజువాక, షీలానగర్, వెంకటేశ్వర కాలనీ లో లక్ష్మి అపార్ట్ మెంట్ లో డోర్ నెంబర్ 32-10-7/3 లో నివాసం ఉంటున్న సప్ప నాగమణి తన ఇంటిలో దొంగతనం జరిగిందని గాజువాక క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆమె వాళ్ల ఫ్లాట్ లో పాలిషింగ్ వర్క్స్ చేయించడం వల్ల, వారి ఫ్లాట్ లో పడుకోవడానికి ఇబ్బంది ఉంది అని, తన భర్త, చిన్న కూతురు తో కలిసి జూలై 12 న రాత్రి సుమారు 10 :30 గంటలకు వారి ఫ్లాట్ కి తాళం వేసి , క్రింద ఫ్లోర్ లో ఉన్న జి.ఎఫ్ -2 ఫ్లాట్ లో పడుకున్నారని అన్నారు. దాని తరువాత మధ్యరాత్రి అనగా జూలై 13 న సుమారు తెల్లవారు 4 :25 గంటలకు తిరిగి తమ ఫ్లాట్ దగ్గర కు వచ్చేసరికి ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారని చెప్పారు. లోపల బీరువా లాకర్ కూడా పగలగొట్టి ఉండటంతో అందులో ఉన్న సుమారు 100 తులాల బంగారు ఆభరణాలు అలాగే రూ. 13.5 లక్షల నగదు కనిపించలేదని ఫిర్యాదు చేశారని తెలిపారు.పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్స్) కె.లతామాధురి ఆదేశాల మేరకు,సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందం సాంకేతిక ఆధారాలను విశ్లేషించే సమయం లో తెలంగాణా రాష్ట్రంలో మలక్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మర్డర్ కేసులో లో ఏ -2 అర్జున జ్ఞాన ప్రకాశ్, ఏ-3. లింగిబెడి రాంబాబు ను పట్టుకున్నట్లు వెల్లడించారు.

వారు అక్కడ పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు సమాచారం రాగా,సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస రావు వారి ప్రత్యేక దర్యాప్తు బృందం తో తెలంగాణా రాష్ట్రంలో మలక్ పెట్ పోలీస్ స్టేషన్ కి వెల్లి ఏ-2. అర్జున జ్ఞాన ప్రకాశ్, ఏ-3. లింగిబెడి రాంబాబు ను ఎంక్వయిరీ చెయ్యగా నర్సీపట్నం కి చెందిన ఏ -1 చిటికెల నాగేశ్వరరావు అలియాస్ నాగేశ్ ఈ దొంగతనానికి అసలు సూత్రదారి అని తెలియజేశారన్నారు.

# సింహాచల దేవస్థానాన్ని సందర్శించిన కలెక్టర్ హరేందిర ప్రసాద్

**విశాఖపట్నం, ఆగస్టు 21 , మేజర్ న్యూస్:** భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ గురువారం ఉదయం సింహాచలంలోని శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవ స్థానాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన ఆలయంలో భక్తుల సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ సహాయ కాం ర్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు,అడ్మినిస్ట్రేటివ్ సహాయ కార్యనిర్వహణా ధికారి వాడ్రేవు రమణమూర్తి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ లతో సమావేశమయ్యారు.కలెక్టర్ ప్రధానంగా ఆలయంలో మంచినీటి సౌకర్యాలు, టాయిలెట్స్, పరిశుభ్రత, అన్నప్రసాదం, స్వామివారి ప్రసాదాల నాణ్యత వంటి అంశాలను పరిశీలించారు.భక్తులకు ప్రసాదాల నాణ్యత మరియు స్వామివారి నిత్య అన్న ప్రసాదము ఎలా ఉందని కలెక్టర్ భక్తులను స్వయంగా అడిగి తెలుసుకోగా, భక్తులు ఆలయ ప్రసాదాలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, స్వామివారి దర్శనానికి పడుతున్న సమయం, ఆలయానికి చేరుకోవడానికి ఉన్న మార్గాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత వంటి విషయాలపై కూడా భక్తుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భక్తుల అభిప్రాయాలను తెలుసుకుని దేవాలయాల్లో మెరుగైన సేవలు అందించే విధానంలో భాగంగానే ఈ ఆలయాన్ని సందర్శించామని తెలిపారు.శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తులు సంతృప్తికరంగా దర్శనం చేసుకుంటున్నారని భక్తులు చెప్పడం హర్షణీయమని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యటన అనంతరము స్వామివారిని దర్శించుకున్నారు. స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్ ఆధ్వర్యంలో సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు వేద పండితులు ఆలయ అర్చకులు స్వాగతం పలికి ముం దుగా కప్పస్తంభము ఆ లింగనము అనంతరము బేడా మండపము ప్రదక్షిణ స్వామివారి దర్శనం తదుపరి వేద పండితుడిచే వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# దేశ రక్షణలో ప్రాణాలకు తెగించి సాహసం.. చరిత్రలో తొలిసారి తెలుగోడికి 'కీర్తి చక్ర'



మధురవాడ: ఆగస్టు 21(మేజర్ న్యూస్) : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ, శ్రీ వృక్ష విద్యాసంస్థ, మాలతాంబ విద్యానికేతన్... విద్యాసంస్థల ఆధ్వర్యంలో కార్ షెడ్ కూడలిలో (అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం దరి) వృక్ష జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో కీర్తి చక్ర బిరుదాంకితులు మేజర్ రామ్ గోపాల్ నాయుడు కు ముఖ్య అతిథులుగా హాజరై నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. చేతుల మీదుగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, మాట్లాడుతూ...ఉత్తరాంధ్ర జిల్లా శ్రీకాకుళం కు చెందిన తెలుగు ఆర్మీ మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు సాహసానికి దేశం ఫిదా అయ్యారని.77ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఆయన కీర్తి చక్ర అందు కు తొలి తెలుగు వ్యక్తిగా నిలిచారు.జమ్మూలో ముగ్గురు ఉగ్రవాదులను మట్టు బెట్టి దేశానికి కాపాడిన రాంగోపాల్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారం తో సత్కరించారని తెలియజేశారు. కీర్తి చక్ర పురస్కారం అందుకున్న రాంగో పాల్ నాయుడును అభినందించారు.రాంగోపాల్ తన కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని. జమ్మూ కాశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులను కాల్చి చంపిన రాంగోపాల్ సాహసాన్ని కొనియాడారు.కార్యక్రమంలో ఎన్.ఐ.ఎఫ్. ఎస్.విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి,శ్రీవృక్ష విద్యా సంస్థల కరస్పాండెంట్ బి.వెంకట రమణమూర్తి,రిటైర్డ్ ఎస్పి దివాకర్,మాలతాంబ విద్యానికేతన్ జి.ఎం. డాక్టర్ జి.పి.ఆర్.కృష్ణ,ప్రిన్సిపాల్ బి.శ్రీదేవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీవీకే విద్యార్థులకు విజన్ ట్రీ నేత్ర పరీక్షలు

ఆరిలోవ, ఆగస్టు21, మేజర్ న్యూస్: జీవీఎంసీ, 9వ వార్డు విశాలాక్షి నగర్ బీవీకే స్కూల్లో లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 400 మంది 1నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డాక్టర్ రమణ రాజుస్ విజన్ ట్రీ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్ ఉచితంగానేత్రపరీక్షలు నిర్వహించింది. ఈ వైద్య పరీక్షల్లో 34 మందికి స్వల్ప దృష్టి లోపం ఉన్నట్లు వైద్య బృందం గుర్తించింది. ఈ లోపాన్ని సరి చేసుకోవ డానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు ఐ కేర్ సెంటర్ ఆప్తమాలజిస్ట్ నగేష్ వివరించారు.పాఠశాలలో చదివే విద్యార్థులు దృష్టిలోపా నికి గురవ్వ కుండా ఉండడానికి తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ఆయన సూచనలు అందించారు. భారతీయ విద్యా కేంద్రం హెడ్మాస్టర్ మాధురి , ఉపాధ్యాయులు లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుమన కు, విజన్ విజన్ ట్రీఐ కేర్ సూపర్ స్పెషాలిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



# షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన గంటా



**భీమిలి, ఆగస్టు 21(మేజర్ న్యూస్) :** జీవీఎంసీ 3 వ వార్డులో రూ. 2.59 కోట్ల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, ఫిష్ అండ్ వెజిటబుల్ మార్కెట్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఫిష్ అండ్ వెజిటబుల్ మార్కెట్లో 28 స్టాల్స్, షాపింగ్ కాంప్లెక్స్లో 11 షాపులు నిర్మించారు. మార్కెట్ లోపల స్టాల్స్, షాపుల్లో సౌకర్యాలు ఎమ్మెల్యే, మేయర్ పరిశీలిం చారు. అనంతరం కోతకు గురవుతున్న భీమిలి బీచ్ ప్రాంతాన్ని.. శిధిలా వస్థలో ఉన్న మున్సిపల్ చౌల్ట్రిని కూడా సందర్శించారు.కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురుమిన రామస్వామి నాయు డు,జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు,కార్పొరేటర్లు గంటా అప్పల కొండ, గాడు చిన్ని కుమారిలక్ష్మి, పీవీ నరసింహం, లొడగల అప్పారావు, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు డి.ఎ.ఎన్. రాజు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గాడు అప్పలనాయుడు, తాత్రాజు అప్పారావు, కొప్పల రమేష్, కోరాడ రమణ, వై. అనీల్ ప్రసాద్, అక్కరమాని వెంకట్రావు, పిట్టా సురేష్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, పాసి త్రినాథరావు, చెట్టిపల్లి గోపీ, అప్పలరాము, బోని ప్రసాద్ పాల్గొన్నారు.

# 13 వార్డు లో కొత్త వీధి దీపాలు



**ఆరిలోవ, ఆగస్టు21, (మేజర్ న్యూస్):** జీవీఎంసీ, 13వ వార్డు దీనదయాళపురంలో 7 విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు లేవని స్థానిక సంఘ అధ్యక్షులు వార్డు కార్యదర్శి యల్లమల్లి సురేష్ స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్పందించి గురువారం కొత్త వీధి దీపాలు అమరచడం జరిగింది. తమ వార్డులో ఎక్కడైనా ఈ సమస్య ఉంటే తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ రామ్ శంకర్ స్థానిక సంఘ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ టిడిపి నాయకులు వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ



**ఆనందపురం ఆగస్టు 21 (మేజర్ న్యూస్) :** ఆనందపురం మండలం రామవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 121లో ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు యత్నాలు జరుగుతున్నాయి. గ్రామస్తులు తెలిపిన ప్రకారం, కొంతమంది వ్యక్తులు ఆ భూమిలో మొక్కలు నాటి క్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.ఇదే సర్వే నంబరులో గతంలో స్మార్ట్ టౌన్షిప్ కోసం ప్రభుత్వం సుమారు 8 ఎకరాల భూమి కేటాయించిన విషయం తెలిసిందే. ఆ భూమిని ఆక్రమించేందుకు యత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గతంలోనే ఆనందపురం తహసీల్దార్కి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అప్పట్లో రెవెన్యూ అధికారులు పరిశీలించి హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.అయితే ఇప్పుడు మళ్లీ అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు నిబంధనలను పట్టించుకోకుండా భూమిలో మొక్కలు నాటి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆనందపురం హైవే స్థలాలు లక్షల్లో అమ్మేస్తున్నారు..!

## కళ్ళుమూసుకున్న సంబంధిత అధికారులు

**ఆనందపురం, ఆగస్టు 21 (మేజర్ న్యూస్) :** ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు భూ రాబందుల వాలిపోతారు.దొరలులా కబ్జాలు చేసి దర్జాగా లక్షల్లో అమ్మకాలు చేస్తారు. తాజాగా వేముల జంక్షన్ సర్కిల్ వద్ద నేషనల్ హైవే పరిధిలో స్థలాల అమ్మకాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.రోడ్డు విస్తరణ సమయంలో పోయిన షాపుల యజమానులకు కేటాయించిన స్థలాలను కొందరు ఆక్రమించి లక్షల్లో డబ్బులు తీసుకొని విక్రయిస్తున్నారు.ఈ క్రమంలో రెండు వైపులా షాపులు పెట్టుకుని జీవనోపాధి సాగిస్తున్న చిన్న వ్యాపారులకు కొత్త చిక్కులు తలెత్తాయి.షాపులకు వెళ్లే రహదారి మధ్యలో అక్రమంగా కొత్త షాపులు నిర్మించడం వల్ల చివరలో ఉన్న వ్యాపారులకు దారి లేకుండా పోతుంది. రెండు నుంచి మూడు లక్షల రూపాయలకు ఈ స్థలాలు అమ్ముతున్నారని స్థానికులు చెబుతున్నారు.నేషనల్ హైవే స్థలాలను క్రయవిక్రయాలు జరపడం చట్టరీత్యా నేరమని తెలిసినా, కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదవారు చిన్న షాపులు వేసుకుని జీవనోపాధి కొనసాగించే పరిస్థితుల్లో, దారి మధ్యలో షాపులు రాత్రికి రాత్రి పెట్టడంతో మిగిలిన షాపులకు దారి లేదు .ఈ విషయంపై స్థానిక వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే హైవే అధికారులు జోక్యం చేసుకుని అక్రమ విక్రయాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు






# క్యాన్సర్ స్క్రీనింగ్‌పై శిక్షణ




**పార్వతీపురం,ఆగస్టు21, మేజర్ న్యూస్ :** సత్వర గుర్తింపుతో క్యాన్సర్ బారి నుండి తప్పించవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. NCD 4.0 లో బాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పై వైద్యాధికారులు,వైద్య సిబ్బందికి గురువారం ఎన్జీఓ హోం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గైనకాలజిస్ట్,డెంటల్ వైద్యులు క్యాన్సర్ స్క్రీనింగ్ పై పవర్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ అందించారు. శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ క్యాన్సర్ లో ముఖ్యంగా నోటి,రొమ్ము,గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ లు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, క్షేత్ర స్థాయిలోనే సకాలంలో గుర్తించి,సరైన చికిత్స అందిస్తే,వ్యాధి తీవ్రత కాకుండా ఉంటుందన్నారు. మూడు రకాల క్యాన్సర్లను వైద్య తనిఖీలు,పరీక్షలతో అనుమానిత లక్షణాలను వైద్య సిబ్బంది ఎలా గుర్తించాలి,తదుపరి కార్యాచరణపై శిక్షణలో వివరించిన అంశాల్ని వైద్యాధికారులు,సిబ్బంది క్షేత్ర స్థాయిలో పక్కగా అమలు జరిపి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు.అలాగే బిపి,షుగరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు మాట్లాడుతూ ఎన్సీడి4.0 లో క్యాన్సర్ సర్వే,స్క్రీనింగ్ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని,ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర స్థాయి శిక్షణలు గత నెల జిల్లా ఎన్సీడి బృందాలకు నిర్వహించారని,ప్రస్తుతం జిల్లా స్థాయి శిక్షణలు నిర్వహిస్తూ క్యాన్సర్ సర్వే కు వైద్యాధికారులు,వైద్య సిబ్బందిని సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సిడి పిఓ డా టి. జగన్మోహనరావు, ఎన్సీడి కోఆర్డినేటర్ డా సునీల్, డిఐఓ డా విజయమోహన్,డిపిఎంఓ డా రఘుకుమార్, ఎపిడిమియాలజిస్ట్ డా కౌశిక్,డిఎంఓ మణి, ట్రైనర్స్ గైనకాలజిస్ట్ లు డా.సౌమ్యశ్రీ,డా.పూర్ణ చంద్రిక,డెంటల్ సర్జన్స్ డా.శ్యామల,డా.లోకేశ్వర్,డెమో సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు

## భక్తులకు అన్నసమారాధన కార్యక్రమము

## పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గరుగుబిల్లి, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారము శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హోమములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకా రాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురు దత్త హోమములను నిర్వహించారు. అదే విధంగా ఈహోమా ములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మన సులో కోరిన కోర్కెలు నెరవేరుతా యని తెలిపారు.ఆలయ అర్చకులు చే శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలి పారు.ఈహోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాలకొండ, వీరఘట్టం, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొ న్నారు.ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరి గిందని తెలిపారు.అదే విధంగా పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# అంతర పంటలతో అధిక ఆదాయం పొందవచ్చు



## – జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 21 (మేజర్ న్యూస్) :** రైతులు అంతర పంటలతో అధిక ఆదాయాన్ని పొందవచ్చని జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజు తెలిపారు. గురువారం ఆయన మండలంలోని చినగీసాడ పంచాయతీ,గద్రజోల గ్రామంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో అమలు జరుగుతున్నపలు కార్యక్రమాలను జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజ్ మరియు బడి నుండి పొలంబడి సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ కలిసి రైతు కిల్లక సీతారాం అంతర పంటల క్షేత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండ్ల తోటల్లో అంతర పంటలుగా పసుపు,అల్లం, పైనాపిల్,రాగులు,కర్ర పెండలం, జొన్న,కంది, తీగజాతులు, ఆకు కూరగాయలు మొదలగునవి వేసుకోవడం వలన ప్రధాన పంట ఆదాయంతో పాటు, అంతర పంటలు ఆదాయం కూడా అదనంగా రైతులకు లభిస్తుందన్నారు. అలాగే శ్రీ రాగి వేసుకోవడం వలన తక్కువ ఖర్చుతో సంపూర్ణ పోషకాలు లభ్యమవుతాయన్నారు. రైతులు ఏడాది పొడవునా భూమిని కప్పి ఉంచే విధంగా పలు పంటలు, మిశ్రమ పంటలు వేసుకోవడం వలన మొక్కలలో వైవిధ్యం పెంపొందించడంతోపాటు పర్యావరణాన్ని కాపాడడం, మిత్ర పురుగులు వృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ విధంగా చేయడం వలన నిరంతర పంటలు నిరంతర ఆదాయం నిరంతర ఆరోగ్యం సాధించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రతి రైతు కిచెన్ గార్డెన్లు వేసుకోవడం వలన కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భీమారావు,సీతారాం, కోఆర్డినేటర్ ఎం. గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధి పనులు సామాజిక తనిఖీలుపై ప్రజావేదిక

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి

## ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజా వేదిక



గరుగుబిల్లి, ఆగస్టు 21,మేజర్ న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన సామాజిక తనిఖీలు పూర్తికావచ్చిన నేపథ్యంలో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం స్థానికు విలేకరులతో మాట్లాడారు.గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామ సభలు పూర్తయ్యాయన్నారు.ఈ మేరకు గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీలు పూర్తికావడంతో ప్రజావేదిక కార్యక్రమమును నిర్వ హించడం జరుగుతుందన్నారు. ప్రజావేదిక కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు కానున్నారని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

# వినాయ మంటపాలు ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి



మక్కువ ఎస్ఐ ఎం.వెంకటరమణ

మక్కువ, ఆగస్టు 21,(మేజర్ న్యూస్) : వినాయక చవితి మంటపాలు ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మక్కువ ఎస్ఐ , ఎం వెంకటరమణ సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోలీసులు అనుమతి లేకుండా వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పోలీస్ అనుమతుల కొరకు ఆన్లైన్లో గాని , లేదా నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి గాని దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న పిమ్మట పోలీసులు మంట పాలను పరిశీలించి తగు తాత్కాలిక రుసుం కట్టించుకొని మంటపాలకు నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. పోలీసు అనుమతి లేకుండా మంటపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## రణస్థలంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

**- ప్రభుత్వ డిగ్రీ కాలేజను ప్రారంభించాలి**

**- ప్రభుత్వ ఐటిఐ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయాలి**

**- దుక్క ఆదినారాయణ, కన్వీనర్, సురాజ్య భారత్**

**రణస్థలం, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగితే రణస్థలంను తప్పకుండా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి. జిల్లాకే తలమాణికమైన ఈ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధితో పట్టణికరణను సంతరించుకోవటం వలన ఇక్కడ భూముల విలువలు అధిక మొత్తంలో పెరగటం, అలాగే అనేక మంది పేదల రైతుల భూసమస్యలు అనేక ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకపోవటం వంటి అంశాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చే ఏర్పాటు కంటే యువత తలరాతలు మార్చే అక్షర జ్ఞానం అందించే ఏర్పాటు అధిక ప్రాధాన్యత కలిగి ఉంది. విద్యార్థులు ఐదు పదుల కిలోమీటర్లు దూరం వెళ్లి



పొందగలుగుతున్న డిగ్రీ విద్యను ఈ ప్రాంతంలో అందుబాటులోకి తీసుకురావలసిన అత్యవసరం ఎంతైనా ఉంది. గతంలో మండలానికి మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంకా ప్రారంభించక పోవటం విద్యార్థులకు ఒక శాపంలా మారింది. ఈ పరిస్థితి ఇక్కడ ప్రజల అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని తెలియజేస్తుంది. ఇక్కడ ప్రజలు అధికారుల దయదాక్షణ్యాల మీద ఆధారపడతారన్న చులకన భావన నెలకొని ఉంది. ఈ పరిస్థితి మారాలి. పారిశ్రామిక అభివృద్ధి త్వరతగతిన జరుగుతున్న రణస్థలం మండలానికి తప్పనిసరిగా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ మరియు నైపుణ్య అభివృద్ధి సంస్థ మంజూరు చేయవలసిన అవసరం ఉంది. పైన తెలిపిన డిమాండ్లపై అధికారులు దృష్టిపెట్టి చర్యలు తీసుకుంటారని కోరుతున్నాను.

## రేపు యూనీ ఎక్స్పర్ట్స్ ఆధ్వర్యంలో

# గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్



**విశాఖపట్నం, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** విదేశీ విద్యను అభ్యసించాలి అనుకునే వారికి యూని ఎక్స్పర్ట్స్ సంస్థ వాళ్ళు అవకాశం కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 23-08-2025 శనివారం ద్వారాకనగర్ లో గల సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరాజు తెలిపారు. గురువారం వైజాగ్ లోని యూనిక్స్పర్ట్స్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటల నుండి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభం అవుతుంది అన్నారు. ఇందులో 20 కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యు ఎస్ ఎ,యుకే,కెనడా, అస్ట్రేలియా,దుబాయ్, మరియు జెర్మనీ దేశాలు నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారు అని విద్యార్థులకి ఇది ఒక సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. ఈ ఫెయిర్ కి హాజరు కావడం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్, వీసా సర్వీస్, మాక్ ఇంటర్వ్యూ మరియు 60 శాతం స్కాలర్షిప్ పొందవచ్చని తెలిపారు.విద్యార్థులు పూర్తి చేసిన చదువు పని అనుభవాలు ప్రకారం ఆన్ స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారు అన్నారు. ఈ ఫెయిర్ కి హాజరు అయ్యే విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడవచ్చు అన్నారు. అలాగే హాజరు అయిన విద్యార్థులు కి లక్కీ డ్రా తీసి లక్ష రూపాయల విలువ చేసే ఫ్రీ ఎయిర్ టికెట్ గెలుపొందే అవకాశం లేదా ఒక నెలపాటు యూనివర్సిటీ వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.పూర్తి వివరాలుకు 7785 968 968 ను సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. ఈ సమావేశం లో శారన్ ,సైదా, రేఖ, స్వాతి, మరియుసందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఐతంలో అధ్యాపకులుకు నూతన జాతీయ విద్యా విధానంపై అవగాహన



**టెక్కలి, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాల లోని విద్యా బోధకులకు బేసిక్ సైన్స్ విభాగ ఆచార్యులు. డాక్టర్ జి. వసంతి నేత్రుత్వంలో "నూతన జాతీయ విద్యా విధానము, అధ్యాపకులు అనుభవ పూర్వక అభ్యాసము మరియు నైపుణ్యాభివృద్ధి పై ద్రుష్టి సారించడం" వంటి అంశాలు పై, రెండు రోజులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు మాట్లాడుతూ పాఠశాల విద్య యొక్క కొత్త నిర్మాణాన్ని సరళంగా మరియు బహుళ విభాగాలుగా మార్చడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్యేశ్య మని అందులో భాగంగానే 5౦3౦3౦4 ఎన్ ఇ పి సిస్టాన్ని రూపొంచిందని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అధ్యాపకులుకు డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు,ప్రిన్సిపాల్ ఎ ఎస్ శ్రీనివాసరావు లు చేతులు మీదుగా ఈ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు, బి ఎస్ అండ్ హెచ్ విభాగం హెడ్ లు.డాక్టర్ ఎం రమణయ్య, డాక్టర్ ఎం వి.రత్నమని అధ్యక్షత వహించారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**అరకులోయ, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** ప్రతి యెటా మాదిరిగానే ఈ ఏడాది కూడా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాలు గురువారం పంపిణీ చేశారు. తమ వంతుగా పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో డిగ్రీ కళాశాల నిర్వాహకులు అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్)ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై. విజయలక్ష్మి,ఎం.అనిత కుమారి పర్యవేక్షణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.కొండబాబు, అధ్యాపకులు గణేష్,రాజు, సోంబాబు,సురేష్,బోధనేతర సిబ్బంది శ్రీనివాసరెడ్డి,ప్రవీణ్ కుమార్,వెంకటరమణ, అప్పన్న,రామన్న, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార నదీ ప్రవాహాల పరిశీలన

**- ప్రతీ రైతుని ఆదుకుంటాం - ఎమ్మెల్యే గొండు. శంకర్**



**శ్రీకాకుళం, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** రైతే దేశానికి వెన్నుముకని, ప్రతీ రైతుని ఆదుకుంటామని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్, గార మండల నదీ ప్రవాహాలను గురువారం ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేపట్టారు. పరిశీలనను వీక్షించిన అనంతరం శాసనసభ్యులు గొండు. శంకర్ మాట్లాడుతూ గడిచిన రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటపొలాలు అతలాకుతలం అయ్యావని, నష్టపోయిన ప్రతీ రైతుకు, నష్ట పరిహారం అందేవిధంగా చూస్తానని హామీనిచ్చారు. ప్రభావిత పరిసర ప్రాంతాలను సందర్శించానని, వంశధార, నాగావళి జలాల గట్టులు, ఆక్రమణకు గురైన పరిసరాలను పునరుద్ధరిస్తామని, వంశధార ప్రాజెక్ట్ ఛైర్పర్సన్, నీటిపారుదల శాఖాధికారులకు, రూరల్ తహసీల్దారునకు విషయాన్ని అందించామని, వారు కూడా వెంటనే స్పందించి డీఈ, ఈఈ, ఇక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. భారీ వర్షాలకు రైతులు కష్టపడుతున్న తీరు వర్ణించలేమని, రానున్న రోజులలో ఇటువంటి విగాధలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. రైతు లేనిదే ప్రపంచం లేదని, ఈ రోజు మనం కడుపునిండా తింటున్నామంటే అది రైతు కష్టమేనని బాగోద్వేగంతో తెలిపారు. ఈ సుడిగాలి పర్యటనలో వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్ర, రూరల్ అధికారులు, మండల, గ్రామస్థాయి నీటిపారుదల అధికారులు, రైతన్నలు, స్థానికులు, టీడీపీ నగర, మండల అధ్యక్ష బృందం తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు ఆన్లైన్

**మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్ర రావు**



**శ్రీకాకుళం, ఆగష్టు 21, మేజర్‌న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు ఆన్లైన్ విధానంలో జరగనున్నాయని ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా. కే. సూర్యచంద్రరావు తెలిపారు. ఇంటర్ పాస్ అయిన విద్యార్థినులు వెబ్ కౌన్సిలింగ్‌లో పాల్గొని కోర్సులు ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో B.A., B.Com., B.Sc. లాంటి మేజర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, గ్రంథాలయం, హాస్టల్, కంప్యూటర్ ల్యాబ్, స్కాలర్షిప్ సౌకర్యాలు కూడా ఉన్నాయని ఆయన వివరించారు. ఒసి అభ్యర్థులు ?400/-, బీసీ అభ్యర్థులు ?300/-, SC/ST అభ్యర్థులు ?200/-లను నెట్ బ్యాంకింగ్ ద్వారా https://oamdc.ucanapply.comలో చెల్లించవచ్చున్నారు. అడ్మిషన్ కు ఈ నెల 26 వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని, వెబ్ ఎంపికలు: 24 నుండి 28 వరకు ఉంటాయని తెలిపారు. అదేవిదంగా 31 వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని, సెప్టెంబర్ ఒకటి నుండి తరగతులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు సమయానికి నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## రాష్ట్రస్థాయి కబాడీ పోటీల్లో మహిళల్లో విశాఖ, పురుషుల్లో కృష్ణ జిల్లా విజేతలు



**మునగపాక, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాసనసభ్యులు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు లో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలు లో ఫైనల్ విజేతలు మహిళల్లో ప్రథమ స్థానం విశాఖపట్నం, రెండవ స్థానం శ్రీకాకుళం, మూడవ స్థానం వెస్ట్ గోదావరి, నాలుగవ స్థానం విజయనగరం,పురుషులలో ప్రథమ స్థానం కృష్ణ జిల్లా, రెండవ స్థానం శ్రీకాకుళం, మూడవ స్థానంఅనకాపల్లి, నాలుగవ స్థానం విజయనగరం,గా గెలుపొందారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి,ఏపీ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు వెంకట సతీష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, కోట్ని బాలాజీ,తోట నగేష్, కొప్పి శెట్టి వెంకటేష్ పాల్గొనిసుందరపు విజయ్ కుమార్ తో కేక్ కటింగ్ చేయించడం జరిగింది అనంతరం నాయకులందరూ ఎమ్మెల్యే విజయ్ కుమార్ కి సాలువా మరియు పూల దండలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనపరెడ్డి శ్రీనివాసరావు చిన్నారావు బాబ్జి పిన్నమరాజు వాసు,డీఎస్ఎన్ రాజు, కొయ్యలాడ దశావతారం,మల్ల రాజేష్ మొల్లేటి సత్యనారాయణ కొర్రపాటి వీర రాజశేఖర్ పోతిన నాగ శివ,శరగడం యోగి నాగేశ్వరరావు ఎల్లపు శ్రావణ్ ఆడారి గణేష్ జెకె బ్రదర్స్ పోలమరశెట్టి మురళి నూకాలయ్య,గోసాల గోవింద్ పోలమర శెట్టి నాగు భీమి శెట్టి సత్యనారాయణ మరియు మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పంచకర్ల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బట్టల షాపు ప్రారంభోత్సవం



**సబ్బవరం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం పంచాయతీలో అనగా తేదీ 21/08/25 ముత్యం కన్వెన్షన్ హాల్ దగ్గర నూతనంగా ఏర్పాటు చెయ్యబడిన బట్టల షాపును ముఖ్యఅతిథిగా హాజరైన పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించినారు. ఈ కార్యక్రమానంతరం నూతనంగా ప్రారంభించబడిన టీవీఎస్ షోరూమ్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా

### అంగన్వాడి టీచర్స్



**అచ్చుతాపురం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచాలి ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని మినీ లో ఇవ్వాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ కి వినత పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీడీవో ఆఫీస్ వద్ద పెన్షన్ డ్యూటీ మినహించాలని ధర్నా కార్యక్రమం చేసి ఈ ఓ ఆర్ డి శ్రీనివాసరావు మెమోరాండం ఇవ్వడం జరిగింది సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు కె నారాయణమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి వేతనాలు పెంచలేదు ఈ కాలంలో పని భారం పెరిగింది 45 రోజులుగా చారిత్రక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాల పెంచుస్తామని మినిట్స్ ఇచ్చారు అయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోకపోవడం లేదు అంగన్వాడి సెంటర్ నిర్వహణ ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదు పోషణ బాల సంజీవని యాప్స్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు మారుమూల ప్రాంతాల నెట్ వర్క్ తీవ్రంగా ఉంది కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి ఎఫ్ఆర్ఎస్ ద్వారా సర్కిల్ ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు సరుకులు అన్ని ఒకసారిగా రావటం లేదు నెట్టు సిగ్నల్ లేకపోవడం వల్ల సర్వార్లు పనిచేయలేకపోవడం వల్ల లబ్ది దారులు ఇబ్బందులు పడుతున్నారు కావున అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి మినీలను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ జీవో ఇవ్వాలని యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పు చేయాలని ఎఫ్ఆర్ఎస్ ఇన్ అవుట్ రద్దు చేయాలని నిర్వహణ సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు 5జి నెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదు గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని హెల్పర్ల ప్రమోషన్ లకు గైడెన్స్ రూపొందించాలి వెంటనే అంగన్వాడీ యూనియన్ చర్చిలకు పిలిచి సంస్థలు పరిష్కరించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో వరలక్ష్మి అంబిక హేమ కుమారి మంగ యమునా నారాయణమ్మ భారతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించని ఫార్మ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**అచ్చుతాపురం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం ఎస్ ఈ జడ్ లో గత సంవత్సరం ఇదే రోజు అతిపెద్ద పారిశ్రామిక ప్రమాదం ఎసెన్సియా ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి 17 మంది మృతి చెందారు మృతికి సంతాపంగా ఈరోజు అచ్చుతాపురం జంక్షన్లో సిఐటియూ మృతులకు, క్షతగాత్రులకు సంతాపం తెలియజేసింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమినాయుడు మాట్లాడుతూ ఎసెన్సియా ప్రమాదం జరిగి ఏడాది అయింది ఈ ప్రమాదంలో 17 మంది మృతిచెందగా 39 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏసేన్సియా ప్రమాదంలో యాజమాన్యం నిర్లక్ష్యం బయటపడింది అయినా యాజమాన్యాన్ని అరెస్టు చేయలేదు ప్రైవేట్ యాజమాన్యాలు లాభాలే పరమావధిగా కార్మికుల ప్రాణాలను పణంగా పెడుతున్నారు ఇప్పటికైనా పరిశ్రమ యాజమాన్యాలు కార్మికుల, ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించి భద్రత ప్రమాణాలు పాటించాలని కోరారు .ఈ కార్యక్రమంలో పోలవరపు దుర్గ, నాగేష్ ,పైడ్రాజు ,గోవిందు,, పైడ్రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల పెంచాలని అంగన్వాడీల ధర్నా




**రావికమతం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** వేతనాల పెంచాలని అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని గత కొంతకాలంగా అంగన్వాడీలు నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ 2019 నుంచి ఇంతవరకు వేతనాలు పెంచలేదని సిఐటియు మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 42 రోజులు దీక్షలు చేసినప్పటికీ ప్రయోజనం లేదని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచినప్పటికీ వేతనాలు పెంపుపై ఎటువంటి ప్రకటన చేయకపోవడం పట్ల ఆమె ఆక్షేపించారు. తక్షణం వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.

## మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న కర్ణం ధర్మశ్రీ

**అచ్చుతాపురం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామంలో వెలసిన ఉన్న శ్రీశ్రీశ్రీ మరిడి మాంబ అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అనకాపల్లి పార్లమెంటు ఇంచార్జ్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ పరిశీలకులు లిబొడ్డేడ ప్రసాద్ మరియు మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రద్దయిన దివ్యాంగ పింఛనుకు దరఖాస్తు చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు



**పలాస, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** పలు సాంకేతిక కారణాల వల్ల రద్దయిన, లేదా పెన్షన్ రకము మారిన, అసలైన దివ్యాంగులు నిరాశ చెందకుండా మరలా దరఖాస్తు చేసుకున్నచో తిరిగి వారి యొక్క దివ్యాంగ పెన్షన్లు పునరుద్ధరించ బడతాయని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘంలో మొత్తం రద్దయిన దివ్యాంగ పెన్షన్లు 27 కాగా, అందులో 5 పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లుగా మార్పు చేయడం జరిగింది, మిగిలిన 22 మంది కూడా మరల ఈదిగువ తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి యొక్క దరఖాస్తులను పరిశీలిస్తామని చెప్పారు. ఇందులో మొదటగా రద్దయిన ఫించన్ దారుడు అప్పీలు కోరుతూ మున్సిపల్ కమిషనర్ వారికి దరఖాస్తు చేసుకోవాలి అని, సదరు దరఖాస్తునకు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, మీయొక్క రద్దయిన లేదా మార్పు చెందిన పెన్షన్ యొక్క నోటీసు కాపీ, సదరం సర్టిఫికెట్ పాతది, సదరం సర్టిఫికెట్ కొత్తది, పెన్షన్ దారుడు ప్రస్తుతము ఏదైనా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్ల యొక్క కాపీలు సదరు అప్పీలు దరఖాస్తుతో పాటు జత చేయాలని చెప్పారు. అప్పీలు చేసుకున్న దరఖాస్తుదారులకు మరియొకసారి తిరిగి వైద్య పరీక్షల కొరకు నోటీసు జారీ చేయడం జరుగుతుందని తదుపరి రద్దయిన పెన్షన్ దారులు తిరిగి వైద్య పరీక్షలకు హాజరు కావలసి ఉంటుందని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.

## ప్రధానమంత్రి టిబి ముక్తాభారత్ అభియాన్ అవగాహన సదస్సు




**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రభుత్వ కళాశాల నరసన్నపేటలో టిబి వ్యాధిపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి డా నల్లి రవికుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి మరియు టిబి వ్యాధి పరిశోధకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి గారు కలలు కన్నా క్షయ రహిత భారతదేశం మనందరి సంకల్పం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి మైకోబాక్టీరియం ట్యూబర్కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల రోగికి సంక్రమించి అది రోగి తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాపించి ద్వారా భారతదేశంలో అనేక మంది రోగగ్రస్తులు అవటం జరిగిందని క్షయవ్యాధి ప్రాబల్యాన్ని ఎదుర్కోవడంలో, దేశం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని పెంపొందించడంలో వంద రోజుల టీబీ ముక్తభారత్ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా.శాంతి మాట్లాడుతూ2025 నాటికి భారతదేశం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న కార్యక్రమం టీబీ ముక్తభారత్ అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా రవికుమార్, డా అన్నాజీ రావు ఇతర అధ్యాపక సిబ్బంది, టీబీ వ్యాధి పర్యవేక్షకులాలు రాజు వైద్య ఆరోగ్య సిబ్బంది కుమారి వందన, హరికృష్ణ, నగేష్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లోకి మురికి నీరు



**శ్రీకాకుళం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ డ్రైనేజీల మురికినీరు ఆర్టీసీ కాంప్లెక్సులోకి వెళుతుంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంబేద్కర్ బొమ్మ దగ్గర నుంచి ఎస్పీ కార్యాలయం మీదుగా, కాంప్లెక్స్ వరకు డ్రైనేజీలపై ఉన్న ప్లేట్లను తొలగించారు. కాంప్లెక్స్ సమీపంలో డ్రైనేజీ లోపల సిమెంట్ ప్లేట్లు పడ్డాయి. దీంతో నీరు ప్రవహించక కాంప్లెక్స్ లోపలకి నీరు చేరుతోంది.శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యల

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




**సారవకోట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం ప్రముఖ పారిశ్రామికవేత్త కీర్తిశేషులు వరుదు బాబ్జీరావు సతీమణి కీర్తిశేషులు వరుదు పరిమళ 69వ జయంతి సందర్భంగావరుదు పరిమళ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వారి కుమారులు వరుదు దేవి ప్రసాద్ వంశీకృష్ణ అధ్యక్షతన గురువారం వి బి ఆర్ కళ్యాణ మండపం వద్ద శంకర్ ఫౌండేషన్ కంటి చికిత్స వైద్య సిబ్బంది మరియు జిల్లా అంధత్వనివారణ సంస్థ సంయుక్తంగా సిబ్బందితో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించగా చుట్టుపక్క గ్రామాల ప్రజలు వచ్చి వైద్య చికిత్సలు సేవలు సద్వినియోగం చేసుకున్నారు 74 మంది వైద్య చికిత్సలు చేయించుకోగా మరో36 మందికి శస్త్ర చికిత్సలు నిమిత్తం రెఫెరల్ చేశారు ఈ కార్యక్రమంలో పోలాకి జడ్పిటిసి సభ్యులు వైయస్సార్సీపి నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి పోలాకి ఎంపీపీ బైరాగి నాయుడు నియోజకవర్గస్థాయి నాయకులు సారవకోట మండలం వైస్ ఎంపీపీ గునుపురం రామారావు సర్పంచులు దండాసి శంకర్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ ప్రతినిధి రావాడ శ్రీనివాసరావు సత్రం సర్పంచ్ తంగి వెంకటరమణ ఎంపీటీసీ రెడ్డి పాపయ్య తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ప్రతి ఏడాది నిర్వహించడం వలన అనేకమంది కంటి వైద్యం చికిత్సలు చేయించుకుని వ్యవస్థాపకులు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## వినాయక మండపాలకు ఆన్లైన్ అనుమతులు..

**: సి ఐ,ఎం. శ్రీనివాసరావు**



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక వెబ్సైట్ ద్వారా అనుమతులు మంజూరు చేయబడతాయని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు ganeshutsav.net వెబ్ సైట్ ద్వారా సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు పొందవచ్చునని సిఐ అన్నారు. ఈ అనుమతులకు ఎటువంటి రుసుములో చెల్లించి అవసరం లేదని, పోలీస్,ఫైర్,పంచాయితీ, రెవెన్యూ, శాఖల ద్వారా అనుమతులను తప్పనిసరిగా పొందాలని ఆయన వివరించారు. మండప నిర్వాహకులు వినియోగించే మైక్ సెట్ లు రాత్రి 10 గంటల తర్వాత వినియోగించకూడదని, నిమజ్జన సమయంలో నియమ నిబంధనలు పాటించాలని, డీజే ఏర్పాటు చేయడం,మందు గుండు సామగ్రికి బాణాసంచ కాల్చడం వంటివి నిషేధించినట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## తూనికల యంత్రాలకు సీల్ తప్పనిసరి...



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తూనికలు కొలతలు శాఖ అధికారులు ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో తూనికల యంత్రాలకు సీల్ వేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వర్తక వ్యాపారులు వారు వినియోగించే తూనికల యంత్రాలకు తప్పనిసరిగా సీలు వేయించుకోవాలని తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ఎ. బలరామకృష్ణ తెలియజేశారు. సీలు లేని తూనికల యంత్రాలు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు చేపడతామని, అపరాధ రుసుములతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పారిశుద్ధ్యంపై పరిశీలించిన ఎంపీడీవో



**సారవకోట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** కిడిమి గ్రామంలో పారిశుద్ధ్యం పై ఎంపీడీవో మోహన్ కుమార్ గురువారం పరిశోధనలు చేపట్టారు అనంతరం సచివాలయం కార్యాలయం అటెండెన్స్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ప్రభాకర్ రావు సచివాలయ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా స్వర్గీయ లోకుల గాంధీ 4వ వర్ధంతి వేడుకలు





**కొయ్యూరు, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఉన్నత ఉద్యోగాన్ని వీడి మన్య వాసులకు సేవ చేయడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి లోకుల గాంధీ అని అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని శరభన్నపాలెం గ్రామంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్గీయ లోకుల గాంధీ నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్, బిజెపి మండల కమిటీ, గాంధీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ద్వారపూడి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు, అనకాపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ పలకా రవి, నర్సీపట్నం సంయోజక్ త్రినాథ్ తదితరులు హాజరయ్యారు. ముందుగా నడింపాలెం లోని స్వర్గీయ లోకుల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మొక్కను నాటారు. అనంతరం శరభన్నపాలెంలోని గాంధీ స్మృతి మందిరం వద్ద కుటుంబ సభ్యులు బిజెపి నేతలు అభిమానులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ విద్యావేత్త స్నేహశీలి ఎప్పుడు మొఖంపై చిరునవ్వు చెదరని వ్యక్తి లోకుల గాంధీ అని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారానికి మారుమూల గ్రామాల్లో పాదయాత్ర చేపట్టి అనేక సమస్యలను జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఉన్నతమైన ఉద్యోగాన్ని వదిలి బిజెపిలో చేరిన ఆయన ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా అనతి కాలంలోనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పార్టీ పెద్దలు గుర్తింపు పొందారన్నారు. ఆయన ఆశయాలను సాధించాల్సిన అవసరం మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఆయనతో పాటు పాల్గొన్న వివిధ సేవా కార్యక్రమాలను పలువురు వక్తలు గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. యువనేత స్వర్గీయ లోకులు గాంధీ నాలుగో వర్ధంతి సందర్భంగా శరబన్నపాలెం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు, ఉచిత సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల నిర్వహణ, గిరిజన అర్చకులకు సన్మానం, దుప్పట్లు పంపిణీ వంటి కార్యక్రమాలను అతిథులు స్థానిక నేతల చేతుల మీదుగా అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎంపిక చేసిన 12 మంది విద్యార్థులకు 5000 వంతన పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ మూడో ఏట అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు చిన్న లను సేవా భూషణ్ మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొయ్యూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ శివకుమార్, డి పద్మరాజు, గొలుగొండ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రామదాసు, రంపచోడవరం ఎటిడబ్ల్యూఓ చెంబు, గొలుగొండ ఎంఈఓ సత్యనారాయణ, టిడిపి నేత ఏఎంసీ మాజీ చైర్మన్, చిట్టిబాబు, భీమరాజు బిజెపి నేతలు మేడిపోయిన చక్ర రావు, గాలి దేవుడు, వి మల్లేష్, కాకర ఉష, మర్రి అర్జున్ రెడ్డి , మర్రి కేశవ, బిజెపి రాజవొమ్మంగి మాజీ మండలాధ్యక్షుడు సూరిబాబు జనసేన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, శేషు, జుర్రా సూర్య ప్రకాష్ వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పెనుగొండ దుర్గాప్రసాద్, మల్లిబాబు, సన్యాసిరావు, డివిడి ప్రసాద్, గాంధీ కుటుంబ సభ్యులు తదితర పలువురు పాల్గొన్నారు.

## బాబు షురూటీ మోసం గ్యారంటీ



**అచ్చుతాపురం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా గురువారం అచ్చుతాపురం మండలంలోని ఆవ సోమవారం, కొండకర్ల గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ, గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం జడ్పిటిసి లాలం రాంబాబు ఎంపీపీ కోనా సంధ్యా బుజ్జి కో జడ్పిటిసి నర్మల కుమార్ మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాహనాల పార్కింగ్ టెండర్ పాట నిర్వహించాలి



**డుంబ్రిగుడ, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం లో వాహనాల పార్కింగ్ టికెట్ వసూళ్లకు టెండర్ పాట నిర్వహించాలని వైసీపీ పోతంగి పంచాయతీ అధ్యక్షుడు కె విజయదశమి డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో చాపరాయి జలపాతం పర్యాటకుల ప్రవేశ దుష్మస్తులకు టెండర్ పాట నిర్వహించడం వల్ల పంచాయతీకి నిధులు వచ్చేదని చెప్పారు. ఐటిడిఏ తీసుకోవడం వల్ల పంచాయితీకి నిధులు రావడంలేదని. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చాపరాయి జలపాతంలో వాహనాల పార్కింగ్ వసూళ్లకు టెండర్ పాట నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కొయ్యూరు ఏపీఎస్పీ పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక కార్యక్రమం

### సాయి బాబా ఆలయంలో అన్న సమారాధన



**కొయ్యూరు, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ప్రజలతో అనుబంధాన్ని బలోపేతం చేస్తూ, కొయ్యూరు ఏపీఎస్పీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శిరిడి సాయిబాబా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ.... సమాజ సేవతో పాటు భక్తి కార్యక్రమాలు చేపట్టడం వలన ప్రజలతో బంధాన్ని పెంచుతాయి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పలువురు ఈ పుణ్యకార్యాన్ని ప్రశంసిస్తూ, పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

# పరిశ్రమ కాలుష్యంతో మృత్స్య సంపద మృత్యువాత

### పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్





**అచ్చుతాపురం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు, ఏపీ ఐఐసి అధికారులు, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ తో కలిసి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక వద్ద ఉప్పుటేరుని సందర్శించిన యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గత మూడు రోజుల నుంచి అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో గల ఉప్పుటేరులో పరిశ్రమల వ్యర్థాలు కలిపేస్తుండటం వలన మత్స్య సంపద మృత్యువాత పడుతుందంటున్న మత్స్య కారుల ఆరోపణల దృష్ట్యా గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ చేపలు చనిపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, పరిశ్రమల వ్యర్థాలపై కూడా ఆరా తీశారు. అలాగే ఉప్పుటేరులో ఉన్న నీటిని పరీక్షలు పంపించి,నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉప్పు టేరులో ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలని ఎపిఐఐసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు....

## బరువైన వాహనాలతో బాధలు...

**- కల్వర్టలపై విరుగుతున్న పలకలు..**

**- విసుగుతున్న జనం..**



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద పోలీస్ స్టేషన్ కి వెళ్లే రహదారిలో కల్వర్టర్ పై ఉన్న పలక విరిగిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. గురువారం ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలోని గ్రామపంచాయతీ సిబ్బంది విరిగిన పలకను తొలగించి కొత్త పలకను ఏర్పాటు చేశారు. అధిక బరువు కలిగిన ఎరువుల భారీ వాహనం కల్వర్టర్ పై ప్రయాణించడంతో పలక విరిగినట్లు స్థానికులు తెలియజేశారు. భారీ వాహనాలను వీధుల్లోకి అనుమతించడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుం దని, స్థానిక కళాశాల రహదారి వద్ద కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడు తుందని, అధిక బరువు కలిగిన భారీ వాహనాలను పట్టణంలో అనుమ తించకపోతే ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కావని స్థానికులు విజ్ఞప్తి చేశారు. పోలీసులు, పంచాయతీ యంత్రాంగం దీనిపై దృష్టి సారిం చాలని ట్రాఫిక్ నియమాలు అమల పరచాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయండి...

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..**



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లుతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యాలయం వద్ద రహదారులు, ప్రహరీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాగోటి ఉమామహేశ్వరి, డైరెక్టర్లు,వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐ టి డి పి అధ్యక్షుడు చక్రికి సన్మానం



**మెలియాపుట్టి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన వట్టి కుల్ల చక్రి కి రెండవసారి ఐటిడిపి.అధ్యక్షునిగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఎంపిక చేశారు . గురువారం మెలియాపుట్టిలో ఐటిడిపి అధ్యక్షుడు చక్రీకు సన్మానం చేసి పూలదండ వేసి శుభాకాంక్షలను జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిలార్,మాజీ మండల టిడిపి అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి తెలిపారు .అలాగే చక్రీకి అధ్యక్షుడిగా నియమించినందుకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రోన్ యంత్ర సహాయంతో నానో యూరియా పిచికారి



**సారవకోట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** వెంకటాపురం గ్రామం దాము వెంకట సూర్యనారాయణ ఐదు ఎకరం ల వ్యవసాయ పొలంలో గురువారం డ్రోన్ యంత్ర సహాయంతో నానో యూరియా పిచికారి వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేయించారు యూరియాకి బదులు నానో యూరియా పిచికారి చేయించారు ఎకరంకు 500 %ఎశ్రీ% ద్రావణం వినియోగించాలని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి ఎల్వి మధు మండల వ్యవసాయ అధికారి కే సిహెచ్ వెంకట్రావు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు దోమ గోపి నాయుడు తదితరులు హాజరైనారు.

## విద్యార్థుల భోజన నాణ్యతలో రాజీ వద్దు..

**- డిప్యూటీ డీఈవో విజయ్ కుమారి..**



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని జిల్లా పరిషత్ (బోర్డు) ఉన్నత పాఠశాల, మడపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యా శాఖ అధికారి విజయ కుమారి గురువారం తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులను, తరగతి గదులను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఫలవంతమైన బోధన అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిప్యూటీ డీఈవో ఉపాధ్యాయులను ఆదేశించారు . మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారము రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీలలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్రాగునీటి భూగర్భ ట్యాంకులు క్లోరినేషన్...



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణానికి త్రాగునీరు అందించే భూగర్భ త్రాగునీటి ట్యాంకులను గురువారం సర్పంచ్ బూరల్లి శంకర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందిచే పూడిక తీయించి, క్లోరినేషన్ చేయించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని భూగర్భ నీటిసంపులో బురద, డస్ట్ వంటి చేరడంతో సమస్య ఉత్పన్నమైంది. దీనివల్ల పట్టణ ప్రజలకు సరఫరా అవుతున్న త్రాగునీరురంగు మారుతుందని, కలుషిత నీరు సరఫరా అవుతుందని, పట్టణ వాసుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గురువారం ట్యాంకులను క్లోరినేషన్ చేసి శు భ్రపరిచారు. శుక్రవారం నుండి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించి కలుషితం లేని మంచినీటిని సరఫరా చేస్తామని సర్పంచ్ శంకర్ తెలియజేశారు. ఈ ఈ క్లోరినేషన్ పనులను దగ్గరుండి ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, ఈవో పి. ద్రాక్షాయిణి పర్యవేక్షించారు.

## మెగాస్టార్ చిరంజీవికి సైకత శుభాకాంక్షలు



**ఆమదాలవలస, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజులకొల్లివలసలో గల సంగమేశ్వర ఆలయం వద్ద పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సైకత శిల్పాన్ని గురువారం రూపొందించారు. చిరంజీవి 70వ జన్మదిన శు క్రవారం రోజున కావడంతో ఈ సందర్భంగా సైకత శిల్పి గేదెల హరికృష్ణ శుభాకాంక్షలు సైకత శిల్పం ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పేడాడ రాంమోహన్, జిల్లా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు సిద్దయ్య ,కొమర మురళి,సరుబుజ్జిలి మండలం మండల అధ్యక్షుడు పైడి మురళి మోహన్, సీనియర్ అభిమానులు బగ్గు అప్పలరాజు,తులగాపు ధనుంజయ, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎంసీ సభ్యుల ప్రమాణ స్వీకారం



**హిరమండలం/ఎల్ఎన్ పేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యుల ప్రమాణస్వీకారం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక మార్కెట్ కమిటీ యార్డ్ లో నిర్వహించిన ఏఎంసీ సభ్యుల ప్రమాణ స్వీకారంనకు ముఖ్య అతిధిగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ రైతులకు ప్రయోజనం కలిగేలాసభ్యులు వ్యవహరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే ఉత్తరాంధ్ర జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని, సుడాచైర్మన్ రవికుమార్ సహకారంతో ఏఎంసీ చైర్మన్గా జనసేన నాయకుడు మామిడి రామక్రిష్ణకు నియమించడం పట్ల జనసేనా పార్టీ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కమిటీ సభ్యులు కృషి చేసి వారికి అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ను విమర్శించే హక్కు ఏ రాజకీయ పార్టీకి లేదు

**- ప్రజా సేవ కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్**

**- ఓట్ల చోరీతో అధికారంలోకి వచ్చిన పార్టీలా కాంగ్రెస్ ను విమర్శించేది**

**- కూటమి ప్రభుత్వాలపై నిప్పులు చెరిగిన కేంద్ర మాజీ మంత్రులు కృపారాణి, జైరాం**



**చింతపల్లి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు ఏ రాజకీ య పార్టీకి లేదని, ప్రజా సేవ కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్ అని, ఓట్ల చోరీ తో దొంగ మార్గంలో అధికారం లోకి వచ్చిన పార్టీలా కాంగ్రెస్ ను విమర్శించేదని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన కేంద్ర మాజీ మంత్రులు కిల్లి కృపా రాణి జైరాం పాంగీ లు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం చింతపల్లి వచ్చిన వారు ముందుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు వంతల బాబురావు రాకతో వంతల సుబ్బారావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలం పుంజు కుంటుందన్నారు.మన్య ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏమిటో ఈ సభ ద్వారా వంతల సుబ్బారావు నిరూ పించారన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు ఏ రాజకీ య పార్టీకి లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీయే అన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను హక్కుల చేర్చుకున్న పార్టీ అన్నారు. ప్రాంతీయ పార్టీలు పుట్టక మునుపే దేశాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరాన ఉన్న ఎన్నో మారుమూల ప్రాంతాల అభివృద్ధి తో పాటు నిరుపేదల, బడుగు బలహీన వర్గాలు, దళితులు ఆదివాసీల సంక్షేమం కోసం అనేక చట్టా లు. రిజర్వేషన్లు అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రాంతీయ పార్టీలు, దొడ్డి దారిన అధికారం చేపట్టిన మతోన్మాద పార్టీలు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. గుడ్డ వచ్చి పిల్లను వెక్కి రించిన చందంగా ప్రాంతీయ పార్టీలు తయారయ్యాయ న్నారు. అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి ప్రజలను నిలువునా ముంచుతున్న కూటమి సర్కార్ల లో రాష్ట్రంలో ఉన్న తెదేపా ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటే ప్రజలను మోసగించిందని ఆమె విమర్శించారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సర్పంచి కృషితో ఆక్రమించిన గోర్జ స్థలంకు మోక్షం

**- మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ముద్దాయికు సంవత్సర జైలు శిక్ష - 5 వేలు జరిమానా**



**కశింకోట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మోటార్ సైకిల్ దొంగతనం కేసులో రుజువు అయినందున ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష, అనకాపల్లి గౌరవ 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బి. వి.విజయ లక్ష్మీ విధించినట్టు కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. ముద్దాయి అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఆలమూరు మండలం బడికి గ్రామానికి చెందిన కావిడి నాని సింగం లాజర్ 2024 సంవత్సరం డిసెంబర్ 27న కసింకోట గ్రామ శివారు శ్రీనివాస పెట్రోల్ బంక్ కు ఎదురుగా గల శ్రీ వేంకటేశ్వర ఎల్.ఎల్. పి షో రూమ్ ముందు పార్క్ చేసిన భాను ప్రకాష్ వ్యక్తికి చెందిన ఏపీ 39 ఎంవి 1592 నెంబర్ గల స్కూటీ దొంగిలించబడిన కేసు లో పిర్యాది ఇచ్చిన పిర్యాదు మేరకు కశింకోట పోలీస్ స్టేషన్ లో కేసు ను నమోదుచేసి, దర్యాప్తు పూర్తిచేసి, ముద్దాయిని అరెస్ట్ చేసిన అల్లు స్వామి నాయుడు కోర్టు నందు చార్జి షీట్ ను ఫైల్ చేసారు. కోర్టు విచారణ లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. వాణి వాదనలు బలంగా వినిపించడం వలన ముద్దాయి కావిడి నాని సింగం ఏ లాజర్ కు అనకాపల్లి గౌరవ 12 వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బి. వి.విజయ లక్ష్మీ ఒక సంవత్సర కఠిన జైలు శిక్ష 5 వేలు జరిమానా విధించారనిచెప్పారు.

దర్యాప్తు అధికారి ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు కసింకోట పోలీస్ స్టేషన్ సిబ్బందిని కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది కి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.వాణితో సమన్వయం చేసుకొని, నిందుతుడికి శిక్ష పడడంలో కీలక పాత్ర పోషించినారు.నర్సీపట్నం ఆగస్టు 21 మేజర్ న్యూస్‌బీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న గోర్జ్ స్థలం అన్యాక్రాంతం కావడంతో సర్పంచ్ శిరీష చర్యలకు పూనుకున్నారు. సర్వే నెంబర్ 84/1 గోర్జు ఆక్రమణలపై మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష 31-12-24 న నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు బుధవారము రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి సరిహద్దులు నిర్వహించారు. దీనితో సీ సీ డ్రైన్ నిర్మాణానికి మార్గము సుగమము అయినదని సర్పంచ్ అల్లంపల్లి శిరీష తెలియజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకటేశ్వరరావు. వీఆర్వో సూర్యనారాయణ, సర్వేయర్ రమ్య, మంగరాజు, ఉప సర్పంచ్ లాలం రాము, నాయకులు రుత్తల నాని ,అల్లంపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మాకవరపాలెం పంచాయతీ అభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

## నర్సీపట్నంలో 15 లక్షల విలువచేసే గంజాయి పట్టుకున్న రూరల్ పోలీసులు

**రెండు కార్లు, స్కూటీ 60 కేజీల గంజాయి స్వాధీనం**



**నర్సీపట్నం, ఆగస్ట 21, మేజర్‌న్యూస్:** అనకాపల్లిజిల్లా నర్సీపట్నం రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని మంగళవారం 60 కేజీల గంజాయిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఎస్పీ వారి సమాచారం అందించిన పక్కా సమాచారం మేరకు మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, గొలుగొండ ఎస్ఐ రామారావు, నర్సీపట్నం రూరల్ ఎస్ఐ పి రాజారావు నిఘా సిబ్బంది, మెగా పెట్టి గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి శ్రీనివాసరావు తెలిపారు. పక్కా సమాచారంతో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై రాజారావు. గొలుగొండ ఎస్సై రామారావు సిబ్బందితో రిట్టవానిపాలెం వద్ద తనిఖీలు చేపట్టారు. గంజాయి స్మగ్లర్లు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. దానికి తగ్గట్టుగానే పోలీసులు నిఘ పెట్టి చాకచక్యంగా గంజాయి రవాణాను అరికట్టడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గురువారం పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించగా ఒక కారులో నుంచి మరొక కారులోకి గంజాయి మారుస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కారులోని కింది భాగంలో ప్రత్యేక అర తయారు చేసి ఎవరు ఊహించని విధంగా ప్రత్యేక అరలో గంజాయిని పెట్టి తరలిస్తున్న 8 మందిని పట్టుకున్నారు. మీరు చింతపల్లి మండలం మరియు కర్ణాటక ప్రాంతానికి చెందిన వ్యక్తులు గంజాయి రవాణా చేస్తున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచాలి



**నక్కపల్లి, ఆగస్ట 21, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 2014 నుండి రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి వేతనాలు పెంచలేదని అన్నారు. ఈ సందర్భభాంగా జిల్లా వుమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ 45 రోజులుగా చారిత్రక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాల పెంచుస్తామని మినిట్స్ ఇచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోకపోవడం లేద న్నారు. అంగన్వాడి సెంటర్ నిర్వహణ ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదు పోషణ బాల సంజీవని యాప్స్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు మారుమూల ప్రాంతాల నెట్ వర్క్ తీవ్రంగా ఉంది కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి ఎఫ్ఆర్ఎస్ ద్వారా సర్కిల్ ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నార ని చెప్పారు. ప్రధానమంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదని గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని హెల్పర్లు ప్రమోషన్ లకు గైడెన్స్ రూపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాజ్యం, కవిత,పైడితల్లి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన డాక్టర్ చాపర సుధాకర్



**ఆమదాలవలస, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వ్యవహరిస్తున్న ఆమదాలవలస పట్టణానికి చెందిన డాక్టర్ చాపర సుధాకర్ సీఎం నారా చంద్రబాబు నాయుడును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 9న ఎన్టీఆర్ హెల్త్ విశ్వవిద్యాలయంలో జరగనున్న కాన్వకేషన్ కార్యక్రమానికి హాజరు కావాలంటూ విశ్వవిద్యాలయం డైరెక్టర్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద ఆహ్వానం పలికారు. అందులో భాగంగా సుధాకర్ డాక్టర్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో జరుగుతున్న సేవలను సీఎంకు వివరించారు. వైద్య రంగ అభివృద్ధి కోసం యూనివర్సిటీ మెంబర్స్ కృషి చేయడం జరుగుతుందన్నారు.

## పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాన్సూన్ హైజిన్



**పలాస, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్రా,స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగం అంతర్గతంగా ప్రిన్సిపాల్ జె.వెంకటలక్ష్మి అద్వర్యంలో మాన్సూన్ హైజిన్ అంశంపై గురువారం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వాలెంటర్లు సహకారంతో మురికి నీరు నిలిచే ప్రాంతాలలో ఎండిన ఆకులు, ప్లాస్టిక్ వ్యర్థాలు చిత్తుకాగితాలు తొలగించి నీరు తొలగిపోయే విదానాన్ని ఏర్పరిచారు. దోమలు పెరగకుండా నిరోధించేందుకు నిల్వ ఉన్న నీటిగుంతలను క్రజర్ డస్ట్ మట్టితో పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.పి.మధు, వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతిరావు, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పి.వెంకటరమణ, సైన్స్ విభాగాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ పట్నాయక్, లైబ్రేరియన్ బి.నరసింహులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



**టెక్కలి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక ఇండోర్ స్టేడియం ఇంచార్జ్ మరియు టైక్వాండో కోచ్ నర్సిపురం శేఖర్ కు ఇటీవల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదగా ఉత్తమ కోచ్గా అవార్డును అందుకున్న విషయం అందరికీ తెలిసినదే. అయితే ఉత్తమ కోచ్ గా అవార్డు సాధించినందుకు గాను టెక్కలి ప్రెస్ క్లబ్ బెండి నర్సింగరావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి మరియు ఉత్తమ టైక్వాండో కోచ్ శేఖర్ ను పాత్రికేయ మిత్రులు ఘనంగా సత్కరించి దుస్సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ మరెన్నో గొప్ప అవార్డులను ప్రతి సంవత్సరం కూడా సాధించి టెక్కలి పేరును నిలబెట్టాలని, విద్యార్థులకు సరైన శిక్షణ అందిస్తూ మరెన్నో పథకాలు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యక్షులు గుంట చంద్రశేఖర రావు, ట్రెజరర్ కూన రమేష్, అట్టాడ శ్రీధర్, జర్జన రాంజీ, పోలాకి తేజేశ్వరరావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం నియోజకవర్గం శ్రీకాకుళంలో విలీనం చేయండి



**కొత్తూరు, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** జిల్లా పునర్వి భజనలో పాతపట్నం నియోజ కవర్గం శ్రీకాకుళం లో విలీనం చేయాలని కొత్తూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మాతల గాంధీ దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడ్ని కలసి వినతి పత్రం అందజేశారు. పాతపట్నం రెవిన్యూ డివిజనల్ కేంద్రంగా ఏర్పాటు చేసి కొత్తూరు, హిరమండలం, యల్ యన్ పేట మండలాలకు ప్రయాణ భారం తగ్గించాలని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ మూడు మండలాల ప్రజలు డివిజనల్ కేంద్రానికి వెళ్లాలంటే వ్యయ ప్రయాసలకు గురౌతున్నార ని అన్నారు.విజ్ఞాపన పత్రం పరిశీలించిన తర్వాత మంత్రి రాసమ్మోహన్ నాయుడు సానుకూలం గా స్పందించారని, తన దృష్టి కి వచ్చిన వినతులు పరిశీలించి,తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందని మంత్రి వెల్లడించారని కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మాతల గాంధీ తెలిపారు.ఆయన తో సహా సీనియర్ కార్యకర్త సీపాన కాంతా రావు ఉన్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి సహకరించండి

### సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల




**టెక్కలి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:**" కోర్టుల సముదాయం, టెక్కలి లో "తే 13.09.2025 " ది శనివారం జరిగే "జాతీయ లోక్ అదాలత్" లో ఎక్కువ కేసులు రాజీకి అందరూ సహకరించాలని , రాజీ మార్గమే రాజ మార్గం అని సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల కోరారు. ఈ లోక్ అదాలత్ కి సంభందించి గురువారం కోర్టు పరిధిలోని న్యాయవాదులతో,బ్యాంక్ అధికారులు తో సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాలు లో ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశాలు లో కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకానఅజయ్,న్యాయవాదుల బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెంకటేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు..



**నరసన్నపేట, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వంతో నియమించబడిన మావుడూరి జగదీశ్వర శర్మ, బోయిన శ్రీదేవి, కూన గాయత్రి, దొంతుర్తి బాలకృష్ణ, లక్కోజు విశ్వనాథం, బోయిన నరసింహమూర్తి, దుప్పలపూడి పద్మ,శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను బాధ్యతలు నిర్వహించాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని, భక్తులకు మెరుగైన సౌకర్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతింటి భారతి విశ్వేశ్వరరావు, కింజరాపు రామారావు కూన రమేష్, కోరాడ రామచంద్ర రావు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు తొలగించడం దుర్మార్గమైన చర్య




**కొత్తూరు, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** అనర్హులు పేరుతో వికలాంగుల పెన్షన్లు ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమైన చర్యని మండల వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కొత్తూరు లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొత్తూరు మండలం లో 186 వికలాంగుల పెన్షన్లు తొలగించారని , ఈ విధంగా పరిశీలిస్తే జిల్లా లో పెద్దఎత్తున తొలగించి వికలాంగుల పొట్టకొట్టారని వారు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత 50 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి సామాజిక పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన పెన్షన్లు తొలగిస్తే,50 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ఇచ్చే దాఖలాలు లేవని వైసీపీ నేతలు ఏద్దేవా చేశారు.వికలాంగుల పొట్టకొట్టడం భావ్యం కాదన్నారు.పెన్షన్‌తో పోషణ చేసుకొంటున్న వికలాంగుల పెన్షన్ తీసివేయడం, వారి ఉసురు ప్రభుత్వానికి తగలక మానదని ఆరోపించారు.ఇప్పటికైనా కూటమి నాయకులు కళ్లు తెరచి రద్దు చేసి పెన్షన్లు తక్షణమే ఇవ్వాలని లేని యడలవారి పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధామని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు జి ఆనందరావు,సర్పంచ్ లు సీపాన అశోక్, యార్లంకి ధర్మారావు, లక్ష్మీనారాయణ,రాజులనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి

### - ఎటువంటి రుసుము చెల్లించనవసరలేదు

### -ఎస్సై నారాయణ స్వామి



**నంతబొమ్మాళి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల ఏర్పాటుకు ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నౌపడ ఎస్సై నారాయణ స్వామి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ కచ్చితంగా నిబంధనలు పాటించాలని కోరారు. బలవంతపు చందాలు వసూలు చేయరాదని దర్శనాలకు టికెట్లు పెట్టకూడదని అటువంటి చర్యలకు పాల్పడితే డైల్ 100 ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీలైనంత మేరకు కృత్రిమ రంగుల ఉపయోగించిన విగ్రహాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. మట్టితో తయారు చేసిన విగ్రహాన్ని పూజించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. విగ్రహం సైజు, ఉత్సవం ఎన్ని రోజులు నిర్వహిస్తారు నిమజ్జనం చేసే తేదీ కమిటీ సభ్యుల వివరాలను ముందుగానే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని అన్నారు. మండపాలు దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజు రాత్రి కమిటీ సభ్యులు విగ్రహాల వద్ద బస చేయాలని తెలిపారు. రాత్రి 10 తర్వాత నిశ్శబ్ద వాతావరణం నెలకొల్పాలు అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలన్నారు. గణేష్ మండపాల అనుమతులకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

## గుడ్డిప చింతలబంద చెరువు ఆక్రమణలు తొలగింపు



**రావికమతం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** మండలంలో గుడ్డిప చింతలబంద చెరువు ఆక్రమణలు గురువారం రెవెన్యూ పోలీస్ సిబ్బంది తొలగించారు. ఈ చెరువు ఆక్రమణలకు గురైందని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందింది. ఈ మేరకు రావికమతం ఎమ్మార్వో అంబేద్కర్ ఆధ్వర్యంలో మంగళవారం చింతలబంద చెరువు సరిహద్దులు గుర్తించారు. సరిహద్దు లోపల ఉన్న ఆక్రమణ దారులు స్వచ్ఛందంగా తొలగిపోవాలని ఆదేశించారు. అయినప్పటికీ అక్రమణదారుల్లో ఎటువంటి స్పందన లేదని రెవెన్యూ అధికారులు గుర్తించారు. దీంతో గురువారం తాసిల్దార్ అంబేద్కర్, ఎమ్మార్ఐ రమణ బాబు, వీఆర్వో రాజేష్, సర్వేయర్ శ్రీనివాసరావు, పోలీసులు చింతలబంద చెరువు సరిహద్దులో ఉన్న సిమెంట్ పోల్స్ తో వేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. అలాగే చెరువు గర్భాన్ని ఆక్రమించి సాగు చేస్తున్న రైతుల కూడా తొలగిపోవాలని తెలియజేశారు. ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులకు తెలియజేశారు.

## 9 ఏళ్ల తర్వాత పట్టుబడ్డ ముద్దాయి



**రావికమతం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ప్రమాదంలో వ్యక్తి మరణానికి కారణమైన ముద్దాయిని 9 ఏళ్ల తర్వాత గురువారం అదుపులోకి తీసుకొని కోర్టుకు తరలించామని కొత్తకోట ఎస్ఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు కొత్తకోట స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన కర్ణాటక రాష్ట్రం బళ్లారి గ్రామానికి చెందిన గుదశారవెల్లి బసవ రెడ్డి పై కేసు నమోదు అయినప్పటికీ ఆనాటి నుంచి అతను తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు ఈ విషయమై వివిధ ప్రభుత్వ శాఖల సహాయంతో ముద్దాయి ఉంటున్న అనంతపురం లో మారుమూల న క్వారీలో పనిచేస్తున్న బసవరెడ్డిని తాము అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ మేరకు కోర్టులో హాజరపరచగా అతనికి రిమాండ్ విధించారని. ఎస్ఐ చెప్పారు.

# గంజాయి కేసులో నిందితుల అరెస్టు, రిమాండ్

- చకచక్యంగా వ్యవహరించి ముగ్గురిని పట్టుకున్న పోలీసులు
- కేసును చేదించిన అధికారులకు సిపి అభినందనలు

(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)



గంజాయి కేసులో ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నట్లు కంచరపాలెం సిఐ రవికుమార్ తెలిపారువీరిని అరెస్టు చేసి, రిమాండ్కు తరలించినట్లు చెప్పారు.గంజాయి తరలిస్తున్న కారును అతివేగంగా నడిపి సుభాష్ నగర్ వద్ద ఏడాదిన్నర వయసు చిన్నారి వర్షిత్ ను ఢీకొనడంతో ఆ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిందని, ఘటనలో కారు సీజ్ చేసిన కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు కారు డిక్కీలో 21 కిలోల గంజాయి గుర్తించి కంచరపాలెం లా అండ్ ఆర్డర్ పోలీసులకు సమాచార మిచ్చారని పేర్కొన్నారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. కారులో గంజాయి లభ్యం కావడంతో కారు ప్రమాదానికి కారణమైన తమిళనాడు రాష్ట్రానికి చెందిన కారు డ్రైవర్ అర్జునన్ జెమినీ అధ్మఘం (24)ను ఇటీవలే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించాన్నారు. అయితే కేసుకు సంబంధించి పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం వేట సాగించి వారిని కూడా అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఒక మహిళతో పాటుగా ఇద్దరు యువకులు ఉన్నట్లు గుర్తించి రెండు టీం లను ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు వేగవంతం చేస్తామని తెలిపారు.విజయవాడ, గుంటూరులో ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించామన్నారు. ఘటనలో పరారీలో ఉన్న హైదరాబాద్ హాస్టల్ లో ఉంటున్న గుంటూరుకు చెందిన చందు అక్షయ గౌతమి(20)ను కూడా విజయవాడ వద్ద అదుపులోకి తీసుకోగా ఒంగోలు ప్రాంతానికి చెందిన పేర్లీ విజయ వర్ధన్ రాజు(25), ఒంగోలు బాపట్ల కు చెందిన షేక్ మహమ్మద్ జాకీర్ (19) ను గుంటూరులో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

ఈ కేసులో నిందితుడు పేర్లీ విజయ వర్ధన్ రాజుపై ఇప్పటికే 11 కేసులు ఉన్నాయని,అలాగే షేక్ మహమ్మద్ జాకీర్ పై కోడూరు అనకాపల్లి జిల్లాలో ఒక గంజాయి కేసు ఉందన్నారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ ఐ రవికుమార్,సమీర్ లకు సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శి సహృదయం

### నిరాశ్రయ వ్యక్తి వృద్ధాశ్రమానికి తరలింపు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** రేబాక గ్రామంలో అండర్ బ్రిడ్జ్ కింద గత కొంతకాలంగా నిరాశ్రయుడిగా ఉన్న వృద్ధుడిని ఈనెల 20న పంచాయతీ కార్యదర్శి వి.ఈశ్వర్ రావు ప్రోత్సాహంతో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో కసింకోట లో గల కేంద్ర ప్రభుత్వ వృద్ధాశ్రమంకు తరలించారు. వృద్ధాశ్రమంలో అక్కడ సిబ్బంది ఇతనికి సపర్యాలు చేసి అతని భౌతిక రూపాన్ని రూపురేఖలు మార్చి మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారు. నిరాశ్రయుల పట్ల పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు చూపిన దయను పలువురు అభినందిస్తున్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలించేందుకు సిద్ధమైన మూడు లారీలు సీజ్



**పద్మనాభం, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీ పరిధిలో గల వెంగమాంబ క్వారీ సమీపంలో అక్రమంగా గ్రావెల్ తరలించేందుకు సిద్ధంగా ఉన్న మూడు లారీలను గురువారం తెల్లవారుజామున సీజ్ చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. అందిన సమాచారం మేరకు పై ప్రాంతంలో అక్రమంగా గ్రావెల్ తరలించేందుకు సిద్ధమవుతున్నారు అన్న సమాచారం అందిన వెంటనే స్థానిక సిఐ సి హెచ్ శ్రీధర్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మూడు లారీలను పోలీస్ స్టేషన్ తరలించి, తదుపరిచర్యల నిమిత్తము స్థానిక తహశీల్దార్ వారికి నివేదిక సమర్పించుగా ఒక్కొక్క లారీకి 5000 రూపాయల చొప్పున జరిమాను విధించి లారీలను విడిచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు.

## బకాయి పడ్డ వేతనాలు విడుదల చేయాలి

- 3 నెలలుగా అందని వేతనాలతోఇబ్బందులు పడుతున్న సిబ్బంది
- సిఐటియు అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్య పడాల్



**చింతపల్లి, ఆగస్టు 21, మేజర్‌న్యూస్:** ఏజెన్సీలోని సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి (వర్కర్ లు)బకాయి పడ్డ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. గురువారం చింత పల్లి మండలంలోని పలు ఆశ్రమ వసతి గృహాలను ఆయన సందర్శించి, సమస్య లను అడిగి తెలుసు కున్నా రు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ లోని వివిధ సంక్షేమ వసతి గృహా లలో పని చేస్తున్న సిబ్బంది కి(హాస్టల్ వర్కర్లు. డైలీ వేజ్ సిబ్బంది,బాత్రూం స్వీపర్లు) 3 నెలల గా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులతో విలవిల లాడు తున్నారన్నారు . ఈ మేరకు బకాయి పడ్డ జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కాగా వసతి గృహ సిబ్బంది (వర్కర్ లు)తో పని చేయించు కుంటున్న అధికారులు జీతా లు చెల్లించే విషయంలో గుర్తుండదా ? అని ఆయన ప్రశ్నించారు.జీతాలు ఆగస్టు 31 వ తేదీ లోగా విడుదల చేయకపోతే, సెప్టెంబర్ మొదటి వారంలో చలో ఐటిడిఏ కార్యక్రమం నిర్వ హిస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో హాస్టల్ వర్కర్లు సోములమ్మ.. లక్ష్మణ రావు. కొండమ్మ ఎస్ కే బీ బీ తదితరులు పాల్గొన్నారు.